ప్రజాశక్తి

బుధవారం 23 అక్టోబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విజయవాడ పున్నమి ఘాట్లో డ్రోన్ షోను తిలకిస్తున్న సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

డ్రోన్ షో... అదుర్స్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జాతీయ డ్రోన్ సమ్మిట్‌లో భాగంగా విజయవాడలోని పున్నమి ఘాట్ దగ్గర ఏర్పాటు చేసిన డ్రోన్ షోను ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మంగళవారం ప్రారంభించి తిలకించారు. దేశంలోనే తొలిసారి 5,500 డ్రోన్లతో భారీ ప్రదర్శన ఏర్పాటు చేశారు. సందర్శకులు భారీగా తరలిరావడంతో కష్ణాతీరం జనసంద్రంగా మారింది. విజయవాడ నగరవాసులు డ్రోన్ షో వీక్షించేలా ఐదు ప్రాంతాల్లో డిస్ ప్లేలు ఏర్పాటు చేశారు. డ్రోన్ లైటింగ్ ద్వారా ఆకాశంలో వివిధ ఆకతులు ప్రదర్శించారు. 1911 నాటి పోస్టల్ స్టాంప్ ఆకతి కనువిందు చేసింది. గౌతమబుద్ధుడు, విమానం, ప్రపంచపటంపై భారతదేశం మ్యాప్ ఆకతిలో డ్రోన్ల ప్రదర్శన ఆకట్టుకుంది. కళ్లు మిరుమిట్లు గొలిపేలా బాణసంచా వెలుగులతో పాటు 'కష్ణం వందే జగద్గురం' కళా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. డ్రోన్ హ్యాకథాన్‌లో విజేతలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా నగదు నజరానా అందజేశారు. ఐదు గిన్నిస్ రికార్డులతో అమరావతి డ్రోన్ షో చరిత్ర సష్టించింది. ఈ మేరకు గిన్నిస్ బుక్ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు ధ్రువపత్రాలు అందించారు. లార్జెస్ట్ ప్లానెట్ ఫార్మేషన్, లార్జెస్ట్ ల్యాండ్ మార్క్ సష్టికి, లార్జెస్ట్ ప్లేన్ ఫార్మేషన్, డ్రోన్ల ద్వారా అతిపెద్ద జెండాప్రదర్శన, ఏరియల్ లోగోతో మొత్తం ఐదు ప్రపంచ రికార్డులు నమోదయ్యాయి. రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెనాయుడు, బిసి జనార్దన్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. పున్నమి ఘాట్లో ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం.ధ్యానచంద్ర పాల్గొన్నారు.

2,478 మంది దరఖాస్తులు పరిశీలన

- ఎన్‌టిఆర్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ నిధి మీనా
- ఇప్పటికి 1.44 లక్షల మంది వరద బాధితులకు రూ. 235.72 కోట్లు జమ
- 476 దరఖాస్తుల బ్యాంకు ఖాతాలు విఫలం

ప్రజాశక్తి - విజయవాడ

ఇటీవల వరద ముంపు ప్రభావంతో నష్టపోయిన ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం పరంగా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 1 లక్ష 44 వేల 672 మంది బాధితుల ఖాతాల్లో రూ.235 కోట్ల 72 లక్షల నగదు జమ చేశామని ఎన్‌టిఆర్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ నిధి మీనా తెలిపారు. పెండింగ్లో ఉన్న 2,478 దరఖాస్తులను పరిశీలించి నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసకుంటున్నామని తెలిపారు. అధిక వర్షాలు, బుడమేరు వరద ప్రభావంతో నష్టపోయిన బాధితులకు పరిహారం చెల్లింపులపై మంగళవారం నగరంలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఇన్చార్జి కలెక్టర్ నిధిమీనా...డిఆర్‌వో వి. శ్రీనివాసరావుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 1,44,672 మంది వరద బాధితులకు రూ.235.72 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. 179 గ్రామ, వార్డు సచివాలయాలలో వరద గణన జాబితాల ప్రచురణతో పాటు అదనంగా వచ్చిన దరఖాస్తులను పిజిఆర్‌ఎస్ ఫ్లడ్ మాడ్యూల్‌లో నమోదు చేసినట్లు చెప్పారు. బ్యాంకు ఖాతాలు అనుసంధానం కాని 476 ఖాతాలను అనుసంధానం చేసి చెల్లింపుల ప్రక్రియ జరిపేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు ఇంకా పెండింగ్‌లో ఉన్న 2,478 దరఖాస్తులను ఈనెల 24వ తేదీలోగా పరిష్కరిస్తామన్నారు.

సెంటినీ ఫ్యాక్టరీలో సిఐడి సోదాలు

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం గండేపల్లి సమీపంలో గల సెంటినీ బయోప్రొడక్ట్ ఫ్యాక్టరీలో మంగళవారం సిఐడి అధికారులు సోదాలు నిర్వహించారు. సిఐడి అదనపు ఎస్పీ ఆదినారాయణ ఆధ్వర్యంలో సిబ్బంది ఉదయం నుండి రాత్రి 7 గంటల వరకు తనిఖీలు నిర్వహించారు. గత ప్రభుత్వం హయాంలో లెక్కలలోకి రాకుండా అధిక మద్యం ఉత్పత్తి చేశారని పలు ఫిర్యాదులు రావడంతో ఎపిలోని డిస్టిలరీలపై సిఐడి దష్టి పెట్టింది. ఈ నేపథ్యంలో ఎపిలోని 19 ప్రాంతాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించినట్లు తెలిసింది.. దీనిలో భాగంగా గండేపల్లి సెంటనీ బయోటెక్ కర్మాగారంలో మద్యం బాటిలింగ్ యూనిట్‌లో సీఐడీ అధికారుల సోదాలు నిర్వహించారు. గత ప్రభుత్వం హయాంలో ఏరకం మద్యం తయారైంది, ఎంత తయారైంది, మద్యం నాణ్యత తదితర అంశాలపై తనిఖీలు నిర్వహిఅంచి రికారులు పరిశీలిం చినట్లు తెలిసింది. అయితే సిఐడి తనిఖీల విషయాన్ని గోప్యంగా ఉంచారు. ఎవరినీ లోనికి అనుమతించలేదు.

కంచికచర్ల మండలం గండేపల్లి లో సెంటినీ ఫ్యాక్టరీ

రాజధాని రైతుల ప్రత్యామ్నాయ ప్లాట్లకు

నేడు, రేపు 'ఈ లాటరీ'

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివద్ధి ప్రాధికార సంస్థ(ఏపీ సీఆర్డీఏ) పరిధిలోని భూ సమీకరణ పథకంలో భూములను ఏపీ సీఆర్డీఏ వారికి అప్పగించి ఇంకా ప్రత్యామ్నాయ ప్లాట్లు పొందాల్సిన రైతులకు కేటాయించిన నివేశన, వాణిజ్య ప్లాట్లకు ఈనెల 23, 24 తేదీల్లో ప్రత్యామ్నాయ ప్లాట్లకు ఈ - లాటరీ జరుగుతుందని సిఆర్‌డిఎ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. అమరావతిలో సుమారు 20 గ్రామాలలో రైతులకు ఆన్లైన్ ర్యాండమ్ సిస్టమ్ ద్వారా ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయిస్తారని తెలిపారు. రైతులకు ప్రతి రోజూ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విజయవాడ లెనిన్ సెంటరులోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో 20 గ్రామాలకు సబంధించి 129 రైతులకుగాను 319 ప్లాట్లకు ఈ - లాటరీ జరుగుతుందని తెలిపారు. 23న కురగల్లు - 1, 2 (మధ్యాహ్నం 2 నుండి 3 గంటల వరకు), అబ్బరాజుపాలెం, ఐనవోలు, లింగాయపాలెం, మల్కాపురం, ఉద్దండరాయునిపాలెం (మధ్యాహ్నం 3 నుండి 4 గంటల వరకు), శాఖమూరు, తుళ్లూరు - 1, 2, మందడం - 1, 2 (సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు, 24వ తేదీన నవులూరు - 1, 2, నిడమర్రు - 1, 2 (మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు), బోరుపాలెం, రాయపూడి - 1, నెక్కల్లు, నేలపాడు, వెలగపూడి, వెంకటపాలెం, అనంతవరం (సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు) ఈ లాటరీ జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

గృహ బిల్లులపై సర్వే కొలిక్కి?

- లబ్ధిదారుల సంఖ్య 19,327
- పెండింగ్ రూ. 29.56 కోట్లు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకంలో లబ్ధిదారులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులపై జిల్లా అధికారులు నిర్వహిస్తున్న సర్వే కొలిక్కి వచ్చింది. 45 రోజులుగా నిర్వహించిన సర్వేలో లబ్ధిదారులకు చెల్లించాల్సిన బిల్లులపై జిల్లా అధికారులు నివేదికలు సిద్ధం చేశారు. కృష్ణాజిల్లాలో 19,327 లబ్ధిదారులకు రూ 29 కోట్లా 56 లక్షల 91 వేల 243 పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉందని తేల్చారు. పరిశీలన పూర్తయిన నేపథ్యంలో ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు విడుదలపై త్వరగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

ఆరేళ్లుగా ఎదురు చూపులు

ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకంలో గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు 2019 అక్టోబర్ నుంచి బిల్లులు నిలిచిపోయాయి. తమ ప్రభుత్వ హయాంలో లబ్ధిదారుల గుర్తింపు జరగలేదనే కారణంతో వైసిపి ప్రభుత్వం బిల్లుల చెల్లింపులను పూర్తిగా నిలిపివేసింది. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు విడుదల చేస్తామని ప్రకటించింది. క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి జిల్లాల వారీగా నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ పథకంలో లబ్ధిదారులకు ఒక్కో యూనిట్‌కు రూ.2 లక్షలు, ఎస్‌సి, ఎస్‌టి లబ్ధిదారులకు రూ.2.50 లక్షలు ప్రభుత్వ సాయం అందించాల్సి ఉంది. ఈనేపథ్యంలోనే 45 రోజులుగా గృహ నిర్మాణ సంస్థ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. ఈ పథకంలో నిర్మించుకున్న లబ్ధిదారుల గృహాలను క్షేత్రస్థాయిలో ఫొటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేశారు. వివిధ దశల్లో లబ్ధిదారులు నిర్మించుకున్న గృహాలకు ప్రభుత్వం నుంచి అందిన పేమెంట్ల వివరాలపై నివేదికలు సిద్ధం చేశారు.

నిధుల విడుదలే ఆలస్యం

ఈ పథకంలో లబ్దిదారులు ప్రభుత్వ సాయం అందుతుందని అప్పులు చేసి గృహాలు నిర్మించుకున్నారు. ఆరేళ్లుగా తీసుకున్న అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నారు. నూటికి రూ.2 వడ్డీకి తీసుకున్నా అసలుకన్నా వడ్డీలు ఎక్కువ చెల్లించిన లబ్ధిదారులు ఉన్నారు. గృహ నిర్మాణాలపై పరిశీలన పూర్తయి నివేదికలు సిద్ధమైన నేపథ్యంలో త్వరగా పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఎన్టీఆర్ జిల్లా జాబ్ క్యాలెండర్ విడుదల

ప్రజాశక్తి - విజయవాడ : సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం (ఎంఎస్‌ఎంఈ) ద్వారా ప్రజలకు అందించే స్కీమ్‌ల పట్ల అవగాహన పెంచాలని, 'ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త' అనే నినాదంతో సెంట్రల్ ఫండింగ్ ద్వారా ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను అభివద్ధి చేయాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగం (ఎంఎస్‌ఎంఈ) ఎన్టీఆర్ జిల్లా అధికారులతో ఆయన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. గురునానక్ కాలనీలోని ఎంపి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

(మిగతా 2లో)

అటకెక్కిన కలెక్టరేట్ సుందరీకరణ!

పశువులకు ఆవాసంగా ప్రాంగణం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కృష్ణాజిల్లా కలెక్టరేట్ సుందరీకరణ పనులు అటకెక్కాయి. అసంపూర్తి పనులతో కలెక్టరేట్ ప్రాంగణం అధ్వానంగా దర్శనమిస్తోంది. చిన్న పాటి వర్షానికి ప్రాంగణం తటాకంగా మారుతోంది. కలెక్టరేట్‌ను సూచిస్తూ ఏర్పాటు చేసిన ఆర్చి గేటు దగ్గర రోడ్డుపై సుదీర్ఘకాలంగా నీరు నిలచి పోవడంతో ప్రాంగణంలోపలకు వచ్చే పాదచారులు తీవ్ర అవస్తలు పడుతున్నారు. ప్రాంగణ పర్యవేక్షణ కొరవడి విచ్చలవిడిగా పశువులు సంచరిస్తున్నాయి. మౌలిక వసతులు లేక ప్రాంగణంలోని జిల్లా కార్యాలయాలకు వచ్చే వారు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు కొద్దిరోజుల ముందు కోట్లాది రూపాయలతో జిల్లా కలెక్టరేట్ సుందీరికరిస్తున్నట్లు ప్రకటించారు. దీనిలో భాగంగా విశాలమైన ప్రాంగణాన్ని సముద్రపు ఇసుకతో మెరక చేశారు. చుట్టూ ప్రహరీ నిర్మాణం కొనసాగుతోంది. కొన్ని విద్యుద్దీపాలు అమర్చారు. ప్రాంగణాన్ని మెరక, ప్రహరీ నిర్మాణం చేసే సందర్భాల్లో కలెక్టరేట్‌కు ప్రాంగణం వెలుపల చుట్టూ ఉన్న డ్రయినేజీ పూర్తిగా దెబ్బతింది. వర్షపు నీరు వెలుపలకు వెళ్లే అవకాశం లేకుండా పోయింది. మెరక చేసిన ప్రాంగణాన్ని పూర్తి స్థాయిలో చదును చేయకపోవడంతో నీరు నిలిచిపోతోంది. ప్రాంగణంలో పల్లంగా ఉన్న జిల్లా సర్వే, ఆర్డీవో కార్యాలయాల్లోకి వర్షం వచ్చిన సందర్భాల్లో తరుచుగా నీరు చేరుతోంది.

కలెక్టరేట్ ప్రాంగణంలో సేదదీరుతున్న పశువులు

ఈనేపథ్యంలో కలెక్టరేట్ ప్రాంగణాన్ని చదును చేయడంతోపాటు నీరు నిల్వకుండా ప్రాంగణం చుట్టూ డ్రయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి వుంది. ప్రాంగణంలోకి పశువులు రాకుండా మూడు గేట్ల వద్ద గతంలో గతంలో ఏర్పాటు చేసిన ముగ్గురు వాచ్‌మెన్‌లను కొన్నాళ్ల క్రితం తొలగించారు.

వ్యక్తి హత్య

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణాజిల్లా పెనమలూరు మండలం యనమలకుదురుకు చెందిన మహ్మద్ రఫీ(54) విజయవాడలో హత్యకు గురయ్యాడు.

నిందితుడు ఆదిత్య ఫార్మసీ యజమాని సాగి వెంకట నరసింహ రాజుగా గుర్తించినట్లు తెలిసింది. హైదరాబాద్‌కు చెందిన నిందితుడికి విజయవాడ అయోధ్యనగర్ లోటస్ సెక్టర్-1 పద్వి అపార్ట్మెంట్లో ఫ్లాట్ ఉంది. చిన్ననాటి స్నేహితులైన హంతకుడు, నిందితుడు ఇద్దరూ కలిసి సోమవారం మద్యం సేవించారు. ఈ సమయంలో వారి మధ్య మాటమాట పెరగడంతో మహ్మద్ రఫీ... వెంకట నర్సింహరాజును కత్తెరతో పొడవబోయాడు. అయితే రాజు తప్పించుకుని తన వద్ద ఉన్న టవల్‌తో రఫీ మెడకు వేసి నులిమాడు. దీంతో రఫీ మరణించాడు. ఈ ఘటనపై నిందితుడు నరసింహ రాజే పోలీసులకు ఫోన్ చేయడం విశేషం. తన స్నేహితుడు చావుకు తానే కారణమయ్యానని కన్నీరుమున్నీరయ్యాడు. రఫీ మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు.

గన్నవరం ఎంఎల్ఎ యార్లగడ్డ అమెరికా పర్యటన

ప్రజాశక్తి - గన్నవరం

గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వ్యక్తిగత పనుల నిమిత్తం అమెరికా పర్యటనకు వెళ్లారు. శంషాబాద్ విమానాశ్రయం నుండి మంగళవారం సాయంత్రం అమెరికా బయలుదేరి వెళ్లారు. ఎన్ఆర్ఐ అయిన యార్లగడ్డ వెంకట్రావు అమెరికాలోని వ్యాపార కార్యకలాపాల నిమిత్తం తరచూ అమెరికా వెళ్లి వస్తుంటారు. గత ఏడాది జులైలో అమెరికా వెళ్లేందుకు సన్నద్ధం కాగా రాజకీయ కార్యకలాపాల కారణంగా వెళ్లలేకపోయారు. గత 17నెలలుగా అమెరికా పర్యటన వాయిదా పడుతున్న నేపథ్యంలో అక్కడి వ్యాపార పనులు చూసుకునేందుకు ఎట్టకేలకు డల్లాస్‌కు బయలుదేరి వెళ్లారు. ఆయన తన అమెరికా పర్యటనలో వారం రోజులపాటు వ్యాపార కార్యకలపాల్లో పాల్గొంటారు. మరోవారం రోజులు మంత్రి నారా లోకేష్ తోపాటు ఐటీ సంస్థల ప్రతినిధులతో చర్చల్లోనూ, ఐటీ సదస్సుల్లో పాల్గొంటారు. వచ్చేనెల 5న భారత్‌కు తిరిగివస్తారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తున్న ఎంపి కేశినేని, ఎంఎల్ఎ శ్రీరాంతాతయ్య, టిడిపి రాష్ట్ర నాయకులు పట్టాభి తదితరులు

ఎన్టీఆర్ జిల్లా జాబ్ క్యాలెండర్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లాలో 2024-25 సంవత్సరానికి సంబంధించి జాబ్ క్యాలెండర్‌ను ఎంపి కేశినేని శివనాథ్ విడుదల చేశారు. ఈ సమావేశంలో విజయవాడ కెవైఐసి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రీప్, ఎన్టీఆర్ జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాస్, ఎంఎస్ఎంఇ ఎన్ఎస్ఐసి కిరణ్, జనరల్ మేనేజర్ డిస్ట్రిక్ ఇండిస్ట్రియల్ సెంటర్ సాంబయ్య, ఎన్టీఆర్ జిల్లా ఎల్‌డిఎం ప్రియాంక, డిస్ట్రిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ విక్టర్ బాబు, ఎన్టీఆర్ జిల్లా ఎపిఎస్ఎస్‌డిసి, పిఎడిఎస్‌పిఇ దుర్గా ప్రసాద్, ఎ.పి.ఎస్.ఎస్.డి.సి డిపివో ఎ.మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎన్‌పురం పోలీసుస్టేషన్‌ను త్వరలో పూర్తిచేస్తాం : ఎంఎల్ఎ బొండా ఉమా

ప్రజాశక్తి - విజయవాడ : నిర్మాణంలో ఉన్న సత్యనారాయణపురం జిఎస్. రాజు రోడ్డు లోగల పోలీస్ స్టేషన్‌ను సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా బొండా ఉమా గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఈ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి రూ.2.3 కోట్ల వ్యయంతో శంకుస్థాపన చేశామని తెలిపారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం దీనిని పట్టించుకోలేదన్నారు. తాము ఈ పోలీస్ స్టేషన్ నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నగిరి రామ్మోహన్, ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఇంజనీం ఇఇ విద్యాసాగర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, డివిజన్ ఇన్చార్జి గార్లపాటి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

కత్తులతో దాడి యత్నంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని 20వ వార్డ్ టిడిపి కౌన్సిలర్ భర్త నోముల రఘుపై గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడికి యత్నించారు. జగ్గయ్యపేట నుండి చిల్లకల్లు వెళ్లే రోడ్‌లోని ఎస్‌జిఎస్ కాలేజీ సమీపంలో మంగళవారం సాయంత్రం 20వ వార్డు కౌన్సిలర్ నోముల స్వప్న భర్త నోముల రఘు స్కూటీపై వెళ్తుండగా, కారులో వచ్చి మంకీ కాప్ ధరించిన కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడికి ప్రయత్నించారు. ఆయన తృటిలో తప్పించుకున్నారు. తనకేమైనా అయితే పూర్తి బాధ్యత మాజీ శాసనసభ్యులు సామినేని ఉదయభానే అని రఘు ఆరోపించారు. సామినేని ఉదయభాను అవినీతిపై తాను పోరాడినందుకే ఆయన అనుచరులు తనపై దాడికి ప్రయత్నించారని ఆరోపించారు. జగ్గయ్యపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సమావేశంలో శ్రీరామ్ యాదవ్ తదితర జర్నలిస్టు నాయకులు

పన్నుల బకాయిలను వసూలు చేసి జర్నలిస్టుల సంక్షేమానికి వినియోగించాలి

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ ప్రెస్‌క్లబ్‌పై రూ.2 కోట్లకుపైగా వివిధ ప్రభుత్వ శాఖలకు పన్నుల రూపేణా బకాయి పడిన మొత్తాన్ని ప్రెస్‌క్లబ్ తమది అంటున్న ఏపీయూడబ్ల్యూజే నేతల నుంచి వసూలు చేయాలని ప్రెస్‌క్లబ్ సాధన జెఎసి నేతలు డిమాండ్ చేశారు. ఆ డబ్బును ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి, విజయవాడ జర్నలిస్టుల సంక్షేమానికి వినియోగించే విధంగా ఆయా శాఖలతో పాటు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అందరి ప్రెస్‌క్లబ్‌గా మార్చేందుకు ఇరిగేషన్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రెస్‌క్లబ్‌ను స్వాధీనం చేసుకుని అధికారులు, జర్నలిస్టులతో కలిపి కమిటీ వేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం విజయవాడ ప్రెస్ క్లబ్‌పై దష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక సీతారాంపురం జంక్షన్‌లో ఏపీ ఎంపిఎ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన 'ప్రెస్ క్లబ్ అందరిదీ జేఏసీ' సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పత్రికా సంపాదకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే ప్రసాద్ బాబు, టిఎపిజెఎ అధ్యక్షులు చందన మధు, ఏపీయూజే రాష్ట్ర నాయకులు కాకుమాను వెంకట్ వేణు, ఐఎఫ్‌డబ్ల్యుయుజె రాష్ట్ర నాయకులు పి రామకష్ణ, పసుపులేటి చైతన్య కే హరికష్ణ ప్రసాద్, తాడికొండ బాలాజీ, జాప్ నాయకులు పి ప్రభాకర్ రావు, ఆర్ కోటేశ్వర రావు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **అన్నెం శ్రీనివాసరావు,** తండ్రి: అన్నెం కృష్ణమూర్తి, వయస్సు:49 సం॥, నివాసం : ఇ.నెం. 3-171, తక్కెళ్ళపాడు గ్రామం, ఖమ్మం జిల్లా వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు.తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి : ఎన్‌టిఆర్ జిల్లా, తిరువూరు సబ్ ॥డి॥, గంపలగూడెం మండలం, గంపలగూడెం గ్రామపంచాయితీ ఇలాకా గంపలగూడెం రెవిన్యూ గ్రామములోని మా యిరువురి జాయింట్‌గా ఉన్నటువంటి ఆర్.యస్.నెం. 172దాఖలా మాకు హక్కు గల 1007చ॥గ॥లో గ్రామకంఠ ఖాళీ నివేశన స్థలములో లోగడ మీకు విక్రయించిన తర్పు వైపు య.0.11 సెంట్లకు, **దాక్యుమెంట్ నెం.3351/2024** అయిన 532.4 చ॥గ॥ లకు సరియైన 445.08చ॥మీ॥ల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు :**తూర్పు** : కొత్తగుండ్ల కృష్ణారావు గారి ఆస్థి, **దక్షిణము** : పంచాయితీ రోడ్డు, **పడమర** : మా తాలూకా ఈ నెంబరులో మిగిలిన స్థలము, **ఉత్తరం** : నెరెళ్ళ సత్యనారాయణ గారి ఖాళీ స్థలం

జి.హరేందర్ రెడ్డి, అడ్వకేట్
ఖమ్మం, సెల్ :9848022542

మార్కుల లిస్టు పోయినది

మైలవరం మండలం చంద్రగూడెం గ్రామనివాసి బడుగు శ్రావణి D/o బడుగు శ్రీనివాసరావు . నేను చంద్రగూడెం గ్రామం నుండి ద్విచక్ర వాహనంపై మైలవరం వెళుతుండగా నా బ్యాగ్ పోయినది. మార్గ మధ్యలో ఎంత వెతికినా దొరకలేదు. నా బ్యాగ్ లో రూ 2000 వేలు, డిగ్రీ కి సంబంధించి 6వ సెమిస్టర్ మార్కుల లిస్టు కలవు. అవి నాకు చాలా ముఖ్యమైనవి. ఎవరికైనా దొరికిన యెడల **8074490974** ఈ నెంబరు కు తెలుపగలరు.

పాస్‌పోర్ట్ పోయినది

నాకు N6109228 నెంబర్ గల ఇండియన్ నేషనల్ పాస్పోర్ట్ ను 18.10.2024 తేదీన మా ఇంటి వద్ద నుంచి బయలుదేరి గన్నవరం సెంటర్లో సాయంత్రం ఐదు గంటలకు జిరాక్స్ తీయించుటకు వెళుతుండగా మార్గమధ్యమున పోయినది. పాస్ పోర్ట్ గురించి ఎంత వెతికిన దొరకలేదు. ఒకవేళ పై నెంబర్ గల పాస్పోర్ట్ ఎవరికైనా దొరికినచో నాకు ఫోన్ చేయగలరు.

ఇట్లు
పోతునూరు సావిత్రి,
సెల్ నెంబర్ **9676292043.**

ప్రకటన

నా క్లయింటున్నా ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, చిట్టినగర్, కె.ఎల్‌రావు పార్కురోడ్డు, కలరా హస్పిటల్, సాయిగురు నివాస్, ఫ్లాటు నెం.99 కాపురస్తుడైన లేటు యెండూరి ధర్మారావు గారి కుమారుడు యెండూరి రమేష్ బాబు గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని ఎన్.టి.ఆర్ జిల్లా, నందిగామ, రాఘవాపురం, డోర్ నెం.1-1రు కాపురస్తుడైన లేటు రావెళ్ళ కళింగరావు గారి కుమారుడు రావెళ్ళ జనార్ధనరావు గారి వద్దనుండి క్రయము పొందుటకు నిర్ణయించుకొని వున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు విక్రయమును గూర్చి ఎవరికైనా ఎట్టి అభ్యంతరాలు వున్నయెడల ఈ ప్రకటన తేది లగాయతు 7రోజుల లోగా తగు ఆధారాలతో దిగువ అడ్రస్సునకు రిజిష్టర్ పోస్టు ద్వారా అభ్యంతరములు తెలియపరచగలరు. గడువుకాలము తదుపరి వచ్చెడి అభ్యంతరములు పరిగణలోనికి తీసుకొనబడవు.

షెడ్యూలు:-

లోగడ కృష్ణా జిల్లా, ప్రస్తుతము ఎన్.టి.ఆర్ జిల్లా, నందిగామ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, నందిగామ మండలం, పల్లగిరి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన సత్యవరం గ్రామ రీ సర్వే నెం.83రు దాఖలా స్థిరాస్థి శేరి మెరక భూమికి హద్దులు
తూర్పు: రోడ్డు
దక్షిణం: కటారపు విజయమ్మ గారి భూమి
పడమర: బాణావత్ లక్ష్మి గారి భూమి
ఉత్తరం: డొంక
యీ హద్దుల మధ్య య.1-00ట్లు లేక హె.0-405ర్లు స్థిరాస్థి శేరి మెరక భూమిన్నీ మరియు సదరు భూమి పై యావత్తు యీజ్‌మెంటు హక్కులతో సహా.
తేది:22-10-2024

ముప్పల జయప్రకాష్,
న్యాయవాది,
డోర్ నెం.9-43-20, అప్పలస్వామి వీధి,
మహంతిపురం, విజయవాడ-1,
సెల్ నెం:**98480 75114.**

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయునది. ఏమనగా నా క్లయింటు అయిన కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, గన్నవరం గ్రామ కాపురస్తులు చిలకపాటి శివశంకరరావు, డోర్ నెం.1-32, శ్రీనగర్ కాలనీ, గన్నవరం మరియు ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, యనమలకుదురు గ్రామ కాపురస్తులు చల్లపల్లి గాంధిగారి కుమారుడు లక్ష్మీసాగర్ గార్ల సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూలు దాఖలు ఆస్తిపైన నా క్లయింట్లు విజయవాడ, గాంధీనగర్‌కు చెందిన శ్రీ కన్నెకంటి వెంకటకృష్ణాజీ గారి భార్య కస్తూరి భాయి ద్వారా డాక్యుమెంటు నెంబరు 16266/2024 సబ్ రిజిస్ట్రారు, గన్నవరం క్రయం పొందియున్నారు. శ్రీమతి కన్నెకంటి కస్తూరి భాయి గారి సదరు షెడ్యూలు ఆస్తిని గన్నవరం గ్రామ కాపురస్తులు ఉప్పుగంటి అశోక్ గారి కుమారులు ప్రత్యూష్. ప్రణీత్ గార్లు వారి నాయనమ్మ గారైన ఉప్పుగంటి పాపాయమ్మ గారి ద్వాకా 182/2007 మరియు 183/2007 దాఖలు దస్తావేజు ద్వారా పొంది ఉన్నారు. సదరు పైన తెలిపిన ఆస్తిని, ఉప్పుగంటి సుబ్బారావు గారు వారి జీవిత కాలములో గద్దె లక్ష్మీ కాంతమ్మ గారి క్రయం పొంది, తదుపరి శ్రీమతి లక్ష్మీ కాంతమ్మ గారు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 711/1969 దావా వేయగా ఆ దావాలో 26-6-1972వ తేదీన వచ్చిన తీర్పు ప్రకారం ఉప్పుగంటి సుబ్బారావు గారి కనఫరమ్ చేయబడి తదుపరి సుబ్బారావు గారు మరణించగా వారి సతీమణి పాపాయమ్మ గారు స్వాధీన పరుచుకొని, వారి మనుమలు అయిన ప్రత్యూష్, ప్రణీత్ లకు దాఖలు చేయగా వారు యిరువురు కలసి కన్నెకంటి కస్తూరి భాయి గారికి 459.8 చ॥గ స్థలాన్ని అమ్మియున్నారు. శ్రీమతి కస్తూరి భాయి నా క్లయింట్లకు 197.5 చ॥గ స్థలాన్ని అమ్మియున్నారు. దిగువ తెలిపిన షెడ్యూల్ ఆస్తి విషయమై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములున్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినములలో ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు నా క్లయింట్లను బైండు చేయజాలవని యిందుమూలంగా తెలియజేస్తున్నాను.

షెడ్యూలు:-

కృష్ణా జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా గన్నవరం గ్రామ పంచాయితీ ఏర్యాలే చేరిన, గన్నవరం గ్రామములోని, మా స్వార్జితమై అనగా మాలో 1వవారు ది.10-1-2007వ తేదీన నా నాయనమ్మ గారైన ఉప్పుగంటి పాపాయమ్మ గారి వలన దఖలును పొంది, గన్నవరం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం.182/2007 రుగా సదరు దఖలు దస్తావేజు ద్వారా రిజిస్ట్రేరీ పొందిన ఆస్థి కొంతయున్ను, మరియు మాలో 2వ వారు ది.10-1-2007వ తేదీన నా నాయనమ్మ గారైన ఉప్పుగంటి పాపాయమ్మ గారి వలన దఖలును పొంది, గన్నవరం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో 1వ పుస్తకం, దస్తావేజు నెం.183/2007 రుగా సదరు దఖలు దస్తావేజు ద్వారా రిజిస్ట్రేరీ పొందిన ఆస్థి కొంతయున్ను, వెరశీ పై రెండు దస్తావేజుల దాఖలా ఆ తదాది నుండి నేటి వరకు మా యొక్క సంపూర్ణ స్వాధీన అనుభవ హక్కు భుక్తములలో వుండియున్న పై దస్తావేజులలో మీకు విక్రయించిన 2వ అయిటమ్ దాఖలా ఆర్.యసి.నెం.424/7.రులో 9వ వార్డుకు చెందిన, చ.గ.459.8 లు లేక చ.మీ 386.232లు శేరీ మెరక ఖాళీ స్థలమునకు హద్దులు:-
తూర్పు: 18 అడుగులు వెడల్పుగల రోడ్డు. లిం.90
దక్షిణం: కడియాల సత్యవతి గారి స్థలము లిం.112
పడమర: కాట్రు సత్యం గార స్థలము. లిం.80
ఉత్తరము: నర్రా బాబు గారి స్థలము. లిం.113

యమ్.జ్ఞానాంబ, అడ్వకేట్,
డోర్ నెం.21/10-2-257/2,
ఫ్లాట్ నెం.406, జిజెయమ్‌ఆర్ రెసిడెన్సీ,
జి.వి.ఆర్ నగర్, విజయవాడ,
సెల్ నెం.94401 83394.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
బుధవారం 23 అక్టోబర్ 2024

దీపావళికి భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రానున్న దీపావళి పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని మచిలీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి యిబ.స్వాతి అధికారులకు సూచించారు. మంగళవారం రెవెన్యూ డివిజన్ అధికారి నగరంలోని కలెక్టరేట్ లో గల వారి కార్యాలయంలో దీపావళి బాణాసంచా లైసెన్సులు, అమ్మకాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి దీపావళి పండుగ సందర్భంగా ఏ ఒక్కరికి ప్రమాదం జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాల మేరకు డివిజన్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వ్యాపారస్తులకు బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేయుటకు అనుమతులు ఇవ్వాల్సి ఉందన్నారు. చిన్న విషయం కదా అని ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా భద్రతా చర్యలకు సంబంధించి ఏమైనా సమాచారం అందగానే ఆ దుకాణాలను తనిఖీ చేసి భద్రత చర్యలు పాటించేలాగా చూడాలన్నారు. భద్రత చర్యలు పాటించని వారిపై నిబంధనల మేరకు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించాలన్నారు ఏవైనా సంఘటనలు జరిగిన తర్వాత కాకుండా ముందుగానే పసిగట్టి జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. గతంలో దీపావళి సందర్భంగా 100 నుంచి 150 దుకాణాలను ఒకే చోట ఏర్పాటు చేసే వారని ఒకే చోట జనమంతా కిక్కిరిసి లేకుండా ఈసారి ప్రమాదాలు నివారించేందుకు నేషనల్, హిందూ కళాశాలలతో పాటు మాచవరం తదితర ప్రాంతాల్లో వేరు వేరు చోట్ల రెండు మూడు అనువైన ప్రదేశాలను అందరూ కలిసి సందర్శించి ఎంపిక చేసి దుకాణాలు కేటాయించే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. వ్యాపారస్తులకు దుకాణాలు ఏర్పాటు కోసం అనుమతులు ఇచ్చే సమయంలోనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కచ్చితంగా పాటించవలసిన నిబంధనల గురించి వివరించాలన్నారు. ఈ సమావేశంలో మచిలీపట్నం, అవనిగడ్డ సిఐలు షేక్ అబ్దుల్ నబీ, జి యువకుమార్, పెడన మున్సిపల్ కమిషనర్ గోపాలరావు, సహాయ అగ్నిమాపక అధికారి నరసింహారావు, విద్యుత్ శాఖ డీఈఈ శ్రీనివాసులు, మచిలీపట్నం రెవిన్యూ డివిజన్లోని తహసిల్దారులు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు, అవనిగడ్డలో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న అభిమానులు

కొడాలి నాని జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) జన్మదిన వేడుకలు మండలంలోని అంగలూరులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రముఖులు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు దుగ్గిరాల శేషుబాబు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. **అవనిగడ్డ:** మాజీ మంత్రి వైసిపి నాయకులు కొడాలి నాని జన్మదిన వేడుకలు అవనిగడ్డలో యువ న్యాయవాది గౌతమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నానికి శుభాకాంక్షలు తెలిపి ఆయన అభిమానులు మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అభిమానులు పాల్గొన్నారు.

ఇసుక బండ్ల వద్ద అక్రమ వసూళ్లు

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం రేవు నుంచి ఎడ్ల బండ్లపై ఇసుక తరలించే వారి వద్ద నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు కొందరు చోటా నేతలు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన వారు ఎడ్ల బండ్లపై నది నుంచి ఇసుక తీసుకెళ్లవచ్చని స్పష్టంగా చెప్పారు. ఎడ్ల బండ్ల యజమానులు రాత్రి వేళల్లో ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం రేవు నుంచి ఇసుక తరలిస్తున్నారు. ఘంటసాల, కొడాలి, ఇతర ప్రాంతాలకు చెందిన ఎడ్ల బండ్ల లో ఇసుకను రవాణా చేస్తున్నారు. గత నెల రోజులుగా రాత్రి వేళల్లో ఎడ్ల బండ్లపై ఇసుక రవాణా సాగిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు చోటా నేతలు వారిని శ్రీకాకుళం వద్ద కాపు కాసి మరీ ఒక ఎడ్ల బండికి రూ.50 నుంచి రూ.100 వసూళ్లు చేస్తున్నారు. రాత్రి వేళల్లో సుమారు 100 ఎడ్ల బండ్ల వరకు రేవు నుంచి బయటికి వస్తుంటే కాపు కాసి వారి వద్ద నగదు వసూళ్లు చేస్తున్నట్లు ఎడ్ల బండ్ల యజమానులు వాపోతున్నారు. పొట్ట కూటి కోసం తామేదో తిప్పలు పడుతుంటే ఇలా సూరపనేనివారిపాలెంకు చెందిన కొందరు మా దగ్గర డబ్బులు వసూళు చేయటం ఎంతవరకు సబబు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెక్కల కష్టం మీద ఆధార పడి జీవనం సాగిస్తుంటే ప్రతీ బండి వద్ద డబ్బులు మసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గన్నవరంలో రియల్ ఎస్టేట్‌కు ఊపిరి

ప్రజాశక్తి-గన్నవరం: గత మూడు నెలలుగా గన్నవరం ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ఊపందుకుంది. భూముల వ్యాపారం బాగానే జరుగుతోంది. గతంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలైంది. జిల్లాల ఏర్పాటుతో పుంజుకుంటుందన్న ఆశతో కోట్లాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన వారు వడ్డీలు కూడా కట్టుకోలేక అవస్థలు పడుతున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 2022లో కృష్ణాజిల్లాను విభజించి రెండు జిల్లాలుగా ఏర్పాటు చేసింది. జిల్లా ఏర్పాటవుతుందని వార్తలు రావడంతో గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుంది. ఈ క్రమంలో గన్నవరం కేంద్రానికి చుట్టుపక్కల ప్రాంతాల భూములకు రెక్కలొచ్చాయి. ముఖ్యంగా గన్నవరం బీబీ గూడెం, సూరంపల్లి, ముస్తాబాద్, కేసరపల్లి బాపులపాడు, వీరవల్లి, ఆత్కూరు పరిసరాల్లో భూములు ఎకరా రూ.కోటి నుంచి రూ.2 కోట్ల వరకు పలికాయి. దీంతో ఆ భూముల రైతులు ఆనందపడ్డారు. ఈ ఆనందం మూణ్ణాళ్ల ముచ్చటగా ముగిసిపోయింది. జిల్లా ఏర్పాటు తర్వాత భూములు కొనుగోలు చేసిన వారు లాభాలు రావడంతో కొందరు వెంటనే క్రయవిక్రయాలు జరిపారు. ఇంకా కోట్లలో డబ్బు వస్తుందని ఆశపడ్డ వారికి నిరాశే ఎదురైంది. ముఖ్యంగా వైసీపీ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు రియల్ ఎస్టేట్ చేసే వారి నుంచి మామూళ్లు ఇవ్వాలని పట్టుపట్టడంతో వ్యాపారులు కనుమరుగయ్యారు. దీంతో ఐదేళ్ల వైసీపీ పాలనలో రియల్ ఎస్టేట్ రంగం చతికిలపడింది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల నిర్మాణాన్ని చేపట్టింది. బైపాస్ నాలుగు రహదారుల నిర్మాణాన్ని చేపట్టింది. జాతీయ రహదారుల విస్తరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీంతో ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు పెరిగాయి. గన్నవరం మండల కేంద్రంలో ఎకరా రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు ధరలు పలుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఫెన్సింగ్ ఏర్పాటుకు అనుమతివ్వాలని వినతి

ప్రజాశక్తి-నాగాయలంక

నాగాయలంక గ్రామంలో పార్కు దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ఒక రాజకీయ పార్టీ జెండాదిమ్మను పాలకవర్గ సభ్యుల అనుమతితో నిర్మిస్తున్నారని తెలిసి విగ్రహం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుకు అనుమతివ్వాలని మండల ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యుల తరపున పాలకవర్గ సభ్యులకు, పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచాల తిరుపతి వరప్రసాద్, తనంకి పోతురాజు, ఎస్.శంకర్, బాబురావు, బట్టు జైపాల్, కనగాల శ్యాంబాబు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఉంగుటూరు: మండలంలోని ఉంగుటూరు పోలీస్ స్టేషన్ ఏరియా, బీసీ కాలనీ, హైస్కూల్ ఏరియా పెట్రోల్ బంక్ ఏరియా, ఎలుకపాడు, ఉంగుటూరు, కొయ్యగూరపాడు చేపల చెరువు ప్రాంతాలలో ఉంగుటూరు సెక్షన్ పరిధిలో ఉంగుటూరు ఫీడర్ లైన్ల మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిబి శ్రీనివాస్ తెలిపారు. దీనిని గమనించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

రీసర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

ప్రజాశక్తి-పమిడిముక్కల

గ్రామాలలో గ్రామసభల ద్వారా అర్జీలు సేకరించబడతాయని మండల తాసిల్దార్ నవీన్

అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన ముళ్లపూడి పంచాయతీ వద్ద గ్రామ సభ జరుగుతుందని గ్రామసభలో రెవెన్యూ అధికారులు పాల్గొని అర్జీలు సేకరిస్తారని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో రీ సర్వే గురించి గ్రామసభలు జరుగుతాయని, దీనిని రైతులు వినియోగించుకోవాలని కోరారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా గుడ్లవల్లేరు పోలీస్‌స్టేషన్ వద్ద విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎస్సై సత్యనారాయణ, ఏఎస్ఐ మెండు సాంబశివరావు పోలీస్ స్టేషన్ నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. **బంటుమిల్లి:** బంటుమిల్లి ఎస్సై గణేష్ పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా వాగ్దేవి కళాశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాగ్దేవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

400 మందికి నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎఎఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ఈఎం హైస్కూల్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. శివ హర్ష జ్ఞాపకార్థం ఎఆర్‌కె చౌదరి ఆర్థిక సహాయంతో 400 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారిలో 65 మంది విద్యార్థులకు కళ్లజోళ్లు అవసరమని గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస మూర్తి, లయన్స్ వైపిసి ప్రసాద్, పరంధామయ్య, జంగం మోహన్ రావు, నవాబు, పెరుమల్లు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ మీదుగా మంగళవారం ఉదయం అక్రమంగా రేషన్ బియ్యం రవాణా అవుతున్నట్లు తెలుసుకున్న ఎస్సై కే.శ్రీనివాసరావు స్వాధీనం చేసుకొని వాహనంతో సహా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రేషన్ బియ్యం రవాణా అవుతున్నట్లు సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహించారు. స్టేట్ బ్యాంక్ సెంటర్లో నాలుగు టన్నుల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ఆటోను గుర్తించి అడ్డుకున్నారు. రేషన్ బియ్యం తరలిస్తున్న పెదకళ్లేపల్లి గ్రామానికి చెందిన కుతాడ వెంకన్న బాబును అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేస్తున్నట్లు తెలిపారు. అధికారుల ఆదేశాల మేరకు రేషన్ బియ్యం రవాణాపై ఉక్కు పాదం మోపుతున్నట్లు ఎస్సై చెప్పారు.

ఎఎన్‌ఆర్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-గుడివాడ: స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో మంగళవారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెనిగళ్ల రాము

పాల్గొన్నారు. యాక్సెంచర్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో సుమారు వంద మంది బిబిఎ, బికాం, ఎం.కాం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఉద్యోగ కల్పనలో కళాశాల ఎప్పుడూ ముందుంటుందన్నారు. త్వరలో విద్యార్థినీ, విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై తాము అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ లింగం రామకష్ణప్రసాద్, కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ కాట్రగడ్డ అప్పారావు, కళాశాల కోశాధికారి పర్వతనేని కృష్ణప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్,వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కాశీనాథ్, తదితరులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - విజయవాడ : ఆప్కాస్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. యూనియన్ నగర గౌరవ అధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ఆప్కాస్ కార్మికులు శానిటేషన్ మలేరియా, వాటర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వెహికల్ డిపో పార్కు, స్ట్రీట్ లైట్ క్లాప్ ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పర్మినెంట్ కార్మికులైన 45 మంది ఉద్యోగులకు గత నెల వేతనం పూర్తిగా వేయాలని, వరదల వల్ల రాలేకపోయిన 12 రోజుల వేతనం వెంటనే చెల్లించాలని కోరారు. పార్కు, వాటర్ వెహికల్ డిపో మెకానిక్‌కి జీతం పెంచి ఇవ్వాలని, కార్మికులకు కొబ్బరినూనె చెప్పులు టవల్స్ బట్టలు వెంటనే ఇవ్వాలని, ఇఎస్ఐ పిఎఫ్ తదితర సమస్యలను పరిష్కరించాలని, 25 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ధ్యాన్‌చంద్ర స్పందిస్తూ కార్మికుల జీతాల బిల్లులు ప్రాసెస్‌లో ఉన్నాయని కార్మికుల అకౌంట్లో వేసేలా చర్యలు తీసుకుంటామని, వాటర్ పార్క్ సెక్షన్ల కార్మికుల సంఖ్యను వారం రోజుల్లో అదనంగా తీసుకునే ప్రయత్నం చేస్తామని, పార్క్ వాటర్ వెహికల్ డిపో మెకానిక్స్ జీతాల పెంపు విషయమై కార్మికులకు అనుకూలంగా పైకి రాస్తానని తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నగర అధ్యక్షుడు ఎస్.జ్యోతిబస్, నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.ప్రవీణ్, నగర ఉపాధ్యక్షురాలు టి.తిరుపతమ్మ, వాటర్ సెక్షన్ బాధ్యులు కృష్ణ, నల్ల శీను వెహికల్ డిపో కార్యదర్శి జలసూత్రం నాగరాజు, అధ్యక్షులు కె.హరిబాబు, పార్క్ సెక్షన్ బాధ్యులు టి.చిన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు విరాళం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పట్టణానికి చెందిన నాగుబండి శ్యామసుందరావు రూ.10 వేలు విరాళాన్ని మంగళవారం అందజేశారు. పాఠశాలకు అవసరమైన సిమెంట్ బెంచ్‌ల ఏర్పాటుకు ఇసొమ్మును ఇచ్చినట్లు ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు శంకర రావు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన భోజన శాల, సైకిల్ షెడ్ నిర్మాణంకు, గ్రౌండ్ రిపేర్‌కు దాతలు, పూర్వ విద్యార్థులు పట్టణ ప్రముఖులు సహాయ సహకారాలు అందించాలని ప్రధానోపాధ్యాయునితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.

సమగ్ర భూ సర్వేపై గ్రామసభ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలంలోని ఆంజనేయపురం గ్రామంలో మంగళవారం సమగ్ర భూ సర్వేపై రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. గత ప్రభుత్వంలో నిర్వహించిన సమగ్ర భూ సర్వేలో నమోదు చేసిన సాగు భూముల వివరాలు సర్వే నంబర్లు తప్పులు ఉంటే సరిచేసుకునేందుకు ఈ గ్రామ సభ ఉపయోపడుతుందని అధికారులు తెలిపా రు. ఈసందర్భంగా అధికారులు రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మామిడి కుటుంబరావు, ఎంపీటీసి మామిడి కోటేశ్వరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మోహన్, మండల సర్వేయర్ గోపాలకష్ణ, పంచాయతీ కార్యదర్శి తేనె నరేంద్ర, వీఆర్వో కొత్తపల్లి చంతన్, సర్వేయర్ రామకృష్ణ పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ

ప్రజాశక్తి - చందర్లపాడు : మండలంలోని వెలదికొత్త పాలెం గ్రామంలో మంగళ వారం మేకలు, గొర్రెలకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఉచిత నట్టల నివారణ మందు నందిగామ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మోజేష్ వెస్లీ చేతుల మీదుగా జీవాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ మోజేష్ వెస్లీ మాట్లాడుతూ నట్టల మందు వల్ల గొర్రెలకు మంచి ఆరోగ్యం ఏర్పడడమే కాకుండా వాటి పెరుగుదల సక్రమంగా ఉంటుందని తెలియజేశారు. నులిపురుగుల కారణంగా జీవాలు మందగొండిగా ఉంటూ ఆహారం తీసుకోవడం మానేస్తాయని వాటిని ప్రాథమిక స్థాయిలోనే నివారించాలని సూచించారు. జిల్లా గొర్రెల మేకల సంఘం ప్రెసిడెంట్ దుద్దుకూరు వెంకటకృష్ణ, డాక్టర్ జ్యోతిబాబు, పాల్గొన్నారు.

స్కౌట్స్. గైడ్స్ సర్టిఫికెట్లు ప్రదానం

ప్రజాశకి - భవానీపురం : స్కౌట్స్, గైడ్స్‌తో రాష్ట్రం, దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని బెజవాడ రాజారావు హైస్కూల్ కరస్పాండెంట్ బెజవాడ రాజారావు తెలిపారు. విద్యాధరపురం అరవింద వీధిలో గల బెజవాడ రాజారావు హైస్కూల్‌లో గత విద్యా సంవత్సరం 2023-24లో స్కౌట్స్, గైడ్స్‌లో శిక్షణ, క్యాంపుకు హాజరైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ సోపాన సర్టిఫికెట్ల ప్రధాన కార్యక్రమం ఆ పాఠశాలలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ ఉన్నత విద్యావకాశాల్లో స్కౌట్స్, గైడ్స విద్యార్థులకు 0.5 శాతం రిజర్వేషన్ సదుపాయం కల్పించినట్లు తెలిపారు. భారత్ స్కౌట్స్, గైడ్స్ శిక్షణతో విద్యార్థులు సమాజానికి పునరంకితమై భావి భారత పౌరులుగా తీర్చిదిద్దబడతారని చెప్పారు. వరదల్లో స్కౌట్స్ విద్యార్థులు సహాయ కార్యక్రమాలలో పాల్గొన్నారని తెలిపారు. స్కౌట్స్ వ్యవస్థాపకులు లార్డ్ బేడెన్ పోవెల్‌కు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ మాస్టర్ బి.ఎస్.వరకుమార్, కార్యదర్శి శ్యామ్ ప్రకాష్, లక్ష్మీప్రసన్న, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికురాలికి మెరుగైన చికిత్స అందించాలి : సిపిఎం

కార్మికురాలిని పరామర్శిస్తున్న సత్యబాబు

ప్రజాశకి - వన్‌టౌన్ : విజయవాడ నగరపాలక సంస్థ 48వ డివిజన్ శానిటేషన్ కార్మికురాలు విధులు నిర్వహిస్తున్న పోలవరపు లక్ష్మి మంగళవారం ఉదయం 9 గంటలకు సొరంగం వద్ద బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను భావి పంపులు వద్ద ఉన్న ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య చికిత్స నిమిత్తం చేర్పించారు. ఈ విషయం తెలిసిన వెంటనే సిపిఎం ఫ్లోర్ లీడర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సర్కిల్-1 గౌరవ అధ్యక్షులు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, సర్కిల్ వన్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు కార్యదర్శి వి.సాములు తదితరులు బాధిత కార్మికురాలిని పరామర్శించారు. ఈ సందర్భంగా బోయి సత్యబాబు మాట్లాడుతూ విధి నిర్వహణలో తీవ్రంగా గాయపడిన పోలవరపు లక్ష్మికి నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందేలా మున్సిపల్ అధికారులు స్పందించాలని కోరారు. మున్సిపల్ కార్మికులు తీవ్ర ట్రాఫిక్ ఉన్న రోడ్లపై విధులు నిర్వహిస్తున్న సందర్భంలో తగు జాగ్రత్తలు చేపట్టాలని అందుకు అధికారులు తగు జాగ్రత్తలు తీసుకునేలా మార్గదర్శకాలు రూపొందించాలని కోరారు. ఈ నెలలోనే రేఖా లక్ష్మి 37వ డివిజన్ కార్మికురాలు రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసిందే అన్నారు. వివిధ ప్రమాదాలలో గాయాలకు గురవుతున్న కార్మికులకు మెడికల్ రియంబర్స్‌మెంట్, వేతనంతో కూడిన సెలవు బకాయిలు త్వరగా మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కి విజ్ఞప్తి చేశారు.

ఎట్టకేలకు పెండింగ్ పనులు ప్రారంభం

సిపిఎం ఫ్లోర్‌లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు

డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు

ప్రజాశకి - వన్‌టౌన్ : ఆరు నెలలుగా నిలిచిన ర్యాంపు రోడ్డు పనులు ఎట్టకేలకు మంగళవారం ప్రారంభమయ్యాయి. పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్‌లోని టిఎస్‌పి వీధిలో మధ్యలో నిలుపుదల చేసిన పెండింగ్ ర్యాంపు రోడ్డు పనులు త్వరతగతిన పూర్తి చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో గతవారం ప్రజల సంతకాలు సేకరించారు. సంతకాల సేకరణ ద్వారా మున్సిపల్ కమిషనర్‌కి ఫిర్యాదులు ఇవ్వడం దీనిపై స్పందించిన అధికారులు ర్యాంపు రోడ్డు పనులను ఎట్టకేలకు ప్రారంభించినట్లు సిపిఎం ఫ్లోర్‌లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. ప్రజల ఇబ్బందులను గమనించి వెంటనే ప్రారంభించినందుకు అధికారులకు కార్పొరేటర్ సత్యబాబు ధన్యవాదాలు తెలిపారు. మధ్యలో ఆగిపోయిన అభివృద్ధి పనులు, రిటైనింగ్ వాల్ పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు సిహెచ్ కృష్ణ, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపు తొలగించాలని ఆందోళన

బైఠాయించిన మహిళలు

ప్రజాశక్తి - విజయవాడ : అంబాపురం కట్టమీద ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలని మంగళవారం ఐద్వా ఆధ్వరర్యంలో స్థానిక మహిళలతో ధర్నా నిర్వహించారు. పైపులరోడ్ నుంచి అంబాపురం వెళ్ళే కట్టపైన ఆహ్వాన్ కన్వెన్షన్ హాల్ వద్ద వైన్‌షాపును శనివారం ప్రారంభించారు. రోజూ స్కూల్ నుంచి వచ్చే విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు, మహిళలు కూడా ఆ దారిలో నడవటానికి ఇబ్బంది పడుతున్నారని, స్థానిక మహిళలు, వారి కుటుంబ సభ్యులు వైన్‌షాప్‌ను ఆ స్థలం నుంచి తీసివేయ్యాలని కోరినా ఓనర్ ఒప్పుకోకపోవడంతో సోమవారం సాయంత్రం షాప్‌కి స్థానిక మహిళలు తాళం వేశారు. దీంతో షాప్ ఓనర్ అసభ్య పదజాలంతో మహిళలను దూషించడంతో వాపోపవాదాలు జరిగాయి. మహిళలు ఆందోళనకు దిగారు. తాళాలు ఇచ్చేది లేదని చెప్పారు. విషయం తెలుసుకుని కొత్తపేట ఎస్ఐ సంఘటనా స్థలానికి వచ్చి ఇరువురితోనూ మాట్లాడారు. దీంతో కట్టమీద ఎక్కడా మద్యం షాపు పెట్టేది లేదనే హామీతో మహిళలు ఆందోళన విరమించి తాళాలు అందజేశారు. ఐద్వా నాయకులు మహిళా సంఘం నుంచి సుజాత, అరుణ, శివపర్వతీ, శివమ్మా, భారతి, స్థానిక మహిళలు నజీర, నరసమ్మ, రత్న, సంతోషి పాల్గొన్నారు.

వరద బాధితుల మరో అవకాశం కల్పించాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : వరద సాయం అందని వరద బాధితులకు న్యాయం చేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో కార్యాలయం వద్ద వరద బాధితులతో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ వరద బాధితులకు తక్షణ సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేలమంది వరద బాధితులు సాయం కోసం రెవెన్యూ సచివాలయాల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి

ఎం.మహేష్ మాట్లాడుతూ వరద బాధితులకు సాయం అందేలా స్థానిక ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కార్యాలయంతో సంప్రదించి బాధితులకు న్యాయం చేయాలని కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొత్త గేటు అంబేద్కర్ కాలనీ జగనన్న కాలనీ ఫెర్రి ఇసుక రేవులు ఆంజనేయ కాలనీ దుర్గా కాలనీ ఇందిరమ్మ కాలనీ తదితరులకు తక్షణమే సాయం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి అంబేద్కర్ కాలనీ, కొత్త గేటు శ్రామిక నగర్, ఇబ్రహీంపట్నం ఫెర్రీ, భీమరాజు గుట్ట ప్రసాద్ నగర్ వరద బాధితులు కోటేశ్వరరావు, రంగమ్మ, లక్ష్మీ, సోనీ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశకి - వన్‌టౌన్ : పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఆదేశాలతో 49వ డివిజన్ పరిధిలోని ఫ్రైజర్‌పేటలో మంగళవారం అనారోగ్యంతో మరణించిన కొండ ఇశ్రాయేలు (48) కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. కొండా ఇశ్రాయేలు రాడ్ బెండింగ్ పనిచేస్తూ అనారోగ్యానికి గురై మృతిచెందడంతో మట్టి ఖర్చుల నిమిత్తం ఎంఎల్ఎ సూచన మేరకు కార్యాలయ సిబ్బంది ఆర్థిక సాయం అందజేశారు.

రెవెన్యూ గ్రామ సభలో 37 అర్జీలు

ప్రజాశక్తి - గంపలగూడెం : రెండో రోజు జరిగిన రెవెన్యూ గ్రామసభకు అర్జీలు వచ్చినట్లు స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బద్రీనాథ్ తెలిపారు. మంగళవారం చెన్నవరం గ్రామంలో జరిగిన ఈ సభలో విస్తీర్ణాన్ని గుర్తించాలని 12, పాస్ పుస్తకాలకు 23, భూమి స్వభావాన్ని మార్చాలని రెండు అర్జీలు వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే సాంబశివరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

కళాశాలలో ఎన్‌సిసి ప్రారంభం

ప్రజాశక్తి - మైలవరం : స్థానిక లకిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి ప్రారంభమైంది. ఎన్‌సిసి రైసింగ్ డే సందర్భంగా మంగళవారం విద్యార్థులకు ఎన్‌సిసి సెలక్షన్స్ నిర్వహించారు. 1,600 మీటర్ల రన్నింగ్, రిటన్ టెస్ట్‌లు, నిర్వహించి 13 మందిని ఎన్‌సిసికి ఎంపిక చేశారు. రైసింగ్ డే సందర్భంగా 17 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ జిసి పాండే, ఇతర ఆర్మీ సిబ్బంది ఈ ఎంపికను పర్యవేక్షించారు. అనంతరం పాండే మాట్లాడుతూ ఎన్‌సిసి విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం, దేహదారుడు పెంపొందించి దేశభక్తి కలిగిన పౌరులుగా ఎన్సిసి తీర్చిదిద్దుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎలుకల నిర్మూలనపై అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని సంద్రగూడెం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం ఎలుకల నిర్మూలనపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రికల్చరల్ డిప్యూటీ డైరెక్టర్ ఎ.శారద మాట్లాడుతూ ఎలుకలను సామూహికంగా నివారించినప్పుడు మాత్రమే ఎలుకల వల్ల కలిగే నష్టాన్ని నివారించవచ్చన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఎస్.నాగమణెమ్మ మాట్లాడుతూ రైతులకు కావాల్సిన ఎరువులు ఆర్ఎస్కేలలో అందుబాటులో ఉంటా యన్నారు. రబీ సీజన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రతి ఎలుక కన్నానికి 10 గ్రాముల చొప్పున పొట్లాలు కట్టి పెట్టాలని ప్రత్యక్షంగా ఎలుక బొరియాలో పెట్టి చూపించారు. వ్యవసాయ అధికారులు అనిత భాను, వి ఊర్మిళ, ఎంఏఓ కే సంధ్యారాణి, వీఏఏలు రైతులు పాల్గొన్నారు.

తిరువూరు : మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చారు. గానుగపాడు గ్రామంలో పొలం పిలుస్తోంది మరియు సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం ఉప సంచాలకులు టి.మాధవీ లత మాట్లాడుతూ గ్రామాల్లో సామూహిక ఎలుకల యాజమాన్యం కార్యక్రమం నిర్వహిం చామని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవ సాయ శాఖ ద్వారా ఎలుకల మందును రైతుల కు ఉచితంగా పంపిణీ చేశారు. **యాంత్రిక పద్ధతులు:** పొలాల్లో ఎలుక బోనులు ఉపయోగించి పైరు తొలిదశలోనే ఎలుకల నియంత్రించాలి. ఎలుక బొరియ లలో ఊదర యంత్రాన్ని ఉపయోగించి పొగ పెట్టి చంపా లన్నారు. క్రిమిసంహారక రసాయనాలు వాడితే పాములు గుడ్లగూబలు చనిపోతాయి.

విచ్చలవిడిగా చెట్లు నరికివేత

ప్రజాశక్తి-చల్లపల్లి: పర్యావరణ పరిరక్షణకు చెట్లను నాటాలని నాటిన చెట్లను సంరక్షించాలని ప్రభుత్వం, పలు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రజలకు సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్న రహదారి ప్రక్కన చెట్ల నరకడం మాత్రం ఆగటం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్ స్వచ్ఛంద ఒగా చల్లపల్లి రహదారుల ప్రక్కన మొక్కలు నాటి సంరక్షించారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రత్యేక శ్రద్దను తీసుకున్నారు. స్వచ్ఛంద సంస్థలు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఇంటి ఆవరణలో పరిసరాల ప్రాంతాలలో, పంట పొలాల గట్లపై, ప్రధాన రహదారుల ప్రక్కన మొక్కను నాటి, నాటిన మొక్కను సంరక్షించాలని విస్తృత ప్రచారం చేస్తున్నాయి. చల్లపల్లి కేంద్రంగా ప్రారంభించిన స్వచ్ఛ భారత్ లో భాగంగా స్వచ్ఛ సుందర చల్లపల్లి కొరకు విశేషంగా కృషి చేస్తున్న చల్లపల్లి కి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ డి. ఆర్.కె. ప్రసాద్ దంపతులుచల్లపల్లిలో ప్రధాన రహదారుల పక్కన మొక్కలను నాటి,నాటిన మొక్కలను ప్రత్యేక శ్రద్ధతో సంరక్షించడంతో అవి ఎదిగి నీడనిస్తున్నాయి. మండు వేసవిలో వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు ఆ చెట్ల నీడ కొద్దిసేపు సేద తీర్చుకుంటున్నారు. ఎన్ని ప్రచారాలు నిర్వహించిన అవగాహన సదస్సులు ఏర్పాటు చేసిన కొన్ని ప్రాంతాలలో కొన్నిచోట్ల రోడ్ల ప్రక్కన ఉన్న చెట్లను క్షణాల మీద నరికి వేస్తున్నారు ఒక మొక్క నీడనిచ్చే చెట్టుగా ఎదగడానికి ఎంత శ్రమ అవసరమో ఆలోచించవలసిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. మొక్క ఎదిగి నీడతోపాటు ప్రజలకు అవసరమైన ఆక్సిజన్ అందించి మానవుల జీవనశైలికి ద్రోహద పడుతుందని మేధావులు చెబుతున్నారు. రోటరీ క్లబ్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నాటిన మొక్కలు పెద్ద వృక్షాలుగా మారి వేసవిలో ప్రయాణికులు సేద తీర్చుకునేందుకు అవకాశం కలిగినది. కానీ 216 జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చెట్లను విచక్షణారహితంగా నరికి వేశారు.తర్వాత వేసవిలో ప్రయాణించే ప్రయాణికులు నీడన నిలవడానికి కూడా అవకాశం లేని పరిస్థితి ఏర్పడింది. తర్వాత నాటిన మొక్కలు ఇప్పుడే ఎదిగి నీడనిస్తున్నాయి.వీటిని కూడా వివిధ షాపుల యజమానులు, నివాస గృహాల యజమానులు వాటి ఎదురుగా ఉన్న మొక్కలను నరికి వేస్తున్నారు. విచ్చలవిడిగా మొక్కలు నరుకుతున్న వారిపై చర్యలు తీసుకునే నాధుడు కరువయ్యారని పలువురు ఆరోపిస్తున్నారు మానవుల జీవన శైలికి ఉపయోగపడే మొక్కలను నరికి వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

లంక ప్రాంతాల్లో కలప మాయం

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండలం శ్రీకాకుళం పంచాయతీ పరిధిలో సూరపనేనివారిపాలెం ఆదిఆంధ్ర సొసైటీ 176 ఏలో గ్రామస్తులకు తెలియకుండా ఇష్టానుసారంగా లంక ప్రాంతాల్లో చెట్లు నరికేస్తున్నారు అక్రమార్కులు. దీంతో పర్యావరణానికి తీవ్ర ఇబ్బందులు గురికావడం పలువురిని కలచివేస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. మైనింగ్ వారికీ తెలియకుండా సొసైటీ పెద్దలు వారు ఇష్టానుసారంగా చెట్లు కొడుతూ ఉన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులకు తెలియకుండా వారి నిర్ణయం తెలుసుకోకుండా కేవలం వారు సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని పలువురు వాపోతున్నారు. సొసైటీ సంఘా పెద్దలు ఐదుగురు దగ్గరుండి మరీ ఈ చెట్లను కొడుతున్నారని గ్రామస్తులు, సొసైటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి పర్యావరణానికి ముప్పు రాకుండా కాపాడాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

నాగభూషణరెడ్డి వర్థంతి

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడులోని మండేపూడి నాగభూషణరెడ్డి భవన్లో మండేపూడి నాగభూషణరెడ్డి 31వ వర్థంతి సభ మంగళవారం నిర్వహించారు. ముందుగా ప్రొద్దుటూరు శాఖ కార్యదర్శి ఎం.మాధవరావు నాగభూషణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పంచకర్ల రంగారావు మాట్లాడుతూ నాగభూషణరెడ్డి 50 సంవత్సరాలు పార్టీ కోసం ఎంతో నిస్వార్థంగా పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు మండల కార్యదర్శి టి.నరేష్, మండేపూడి అజయ్, మండల కమిటీ సభ్యులు శ్రీహరి, వై.జోజి, నాంచారయ్య, వెంకటేశ్వరరావు, పి.నాగేశ్వరరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు మండలంలోని తరకటూరు, కంచకోడూరు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ప్రకృతి వ్యవసాయం కృష్ణాజిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కోన పార్థసారథి తరకటూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న వరి పొలం అలానే రసాయన మందులు వాడుతున్న పొలం మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల వ్యవసాయ శాఖాధికారి శివ ప్రసాద్ పాల్గొన్నారు.

ఈడుపుగల్లులో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కంకిపాడు: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఈడుపుగల్లులో నలంద స్కూల్ ఎదురుగా ఉన్న శ్రీ ప్రద భవన్ (సీతా రామా గార్డెన్స్ ప్రక్కన) వద్ద రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో కంకిపాడు పోలీసులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దీనిలో మొత్తం 24 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు సిఐ మురళీకృష్ణ, ఎస్ఐ డి.సందీప్, చైతన్య కాలేజ్ ఏజీఎం రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు అధ్వానం

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం వద్ద జాతీయ ప్రధాన రహదారి మధ్యలో ఉబ్బిన రోడ్డుపై ప్రయాణం చేయడానికి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల రోడ్డు మొత్తం కొట్టుకుపోయింది. ఎన్‌హెచ్ అధికారులు పట్టించుకోవడం లేదు. నిరంతరం నాయకులు, అధికారులు ప్రయాణించే రోడ్డును గమనించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఎన్‌హెచ్ వాహనం ప్రతిరోజు సుమారు 20 సార్లు ఈ రోడ్డుపై వస్తూ ఉంటుంది. ఆ వాహనంలో ఉన్న అధికారులకు ఈ రోడ్డు సమస్య కనిపించకపోవడం శోచనీయం. ఏదో ఒక ప్రమాదం జరిగి, ఎవరో ఒకరు మరణించే వరకు సమస్యను పట్టించుకోరా అంటూ వాహనదారులు వాపోతున్నారు. ఈ రోడ్డుపై వందల సంఖ్యలో వాహనాలు వెళ్తూ ఉంటాయి. రాత్రి వేళలో పలు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును సరి చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: గొర్రెలు, మేకలకు నట్టల నివారణా కార్యక్రమం బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. డా.కె.రామిల్లి ఆధ్వర్యంలో గొర్రెలు 5709, మేకలు 823 మొత్తం 6532 జీవాలకు నట్టల నివారణ మందు వేశారు. **గుడ్లవల్లేరు:** గొర్రెలకు, మేకలకు నట్టల నిర్మూలన కార్యక్రమాన్ని గుడ్లవల్లేరు డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ సి.శ్రీనివాస్ మంగళవారం కవుతరంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవులకి మేలు చేసే నట్టల నివారణ కార్యక్రమాలు ఈ 31 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

నేడు కృష్ణా వర్సిటీకి నాక్ బృందం రాక

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: జాతీయ అసెస్మెంట్, అక్రిడేషన్ బృందం ఈ నెల 23వ తేదీన బుధవారం కృష్ణా విశ్వవిద్యాలయంకు రానుందని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఆర్.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజుల పాటు నాక్ బృందం విశ్వవిద్యాలయంలో అన్ని విభాగాలను క్షుణంగా పరిశీలించి, ఆయా విభాగాల ఇన్చార్జి, సమన్వయకర్తలు నుండి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మరిన్ని వివరాల తెలుసుకుంటుందని ఆయన తెలిపారు. తదనంతరం నైపుణ్యాభివద్ధి ముదింపు ప్రక్రియ చేపట్టి, ర్యాంకింగ్ కేటాయించేందుకు తుది నివేదికను తయారు చేస్తారని ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయం స్థాపించిన తర్వాత తొలిసారి నాక్ బృందం పర్యటిస్తుండడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేస్తున్నామని ఉపకులపతి ఆచార్య ఆర్.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

కాల్వల అభివృద్ధికి రూ.7.73 కోట్లు : రాము

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్, డ్రైనేజీ కాలువల అభివృద్ధికి రూ.7.73 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో ఇరిగేషన్ డ్రైనేజీ కాలువల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష సమావేశం నిర్వహించారు. నెహ్రాలీ, మోటూరు ఛానల్, భూమికోడు తదితర కాల్వలు డ్రైన్లలో జరగనున్న అభివద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి నాణ్యతతో కాలువల్లో అభివద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతతో వర్కులు జరిగేలా చూడాలన్నారు. ఐదేళ్లుగా కాలువల్లో కూడిక తీత పనులు చెయ్యకపోవడంతో, రైతులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రూ.6.03 కోట్లతో డ్రైనేజీలు, రూ.1.70 కోట్లతో ఇరిగేషన్ కాలువల్లో పూడికతీత పనులు ప్రారంభం అవుతాయన్నారు. గ్రామాల్లోని చిన్న చిన్న కాలువల్లో సైతం పూడికతీతలు పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఇరిగేషన్ డి.ఈలు భరత్, శ్రీను, డ్రైనేజీ డి.ఈ గణపతి, ఏఈలు కుమార్, అనిల్, బేగ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం కోరుతూ బివిఆర్‌కు ఎసిసి కార్మికుల వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

సుమారు 31 సంవత్సరాల క్రితం అక్రమ లాకౌట్ గురైన ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు సోమవారం గుంటూరు వచ్చిన సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, స్థానిక ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావును కలిసి వినతిపత్రం అందజేశారు. యాజమాన్యం ఇంతవరకు తమకు నష్టపరిహారం ఇవ్వలేదని వారి దృష్టికి తీసుకొచ్చారు. వేలాది కోట్ల రూపాయలు విలువ గలిగిన భూములు ఉన్నా, న్యాయ స్థానాలు, నష్టపరిహారం కార్మికులకు చెల్లించమని ఆదేశించిన యాజమాన్యం మొండివైఖరి అవలంబించిందని అని తెలిపారు. అఖిలపక్ష యూనియన్‌ల ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం అనేక పోరాటాలు నిర్వహించిన యాజమాన్యం స్పందించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు 170 మంది కార్మికులు అర్ధాకలితో చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు బాగా బతికిన ఫ్యాక్టరీ కార్మికులు నేడు నైపుణ్యం లేని పనులకు వెళ్లి ఇబ్బందులు పడు తున్నారని నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. యాజమాన్యం మొండివైకిరిని నిరసిస్తూ ఈనెల 27వ తేదీ ఎసిసి భూముల స్వాధీనానికి కార్మికులు వెళ్తున్నట్లు చెప్పారు. అన్ని రాజకీయ పార్టీల ట్రేడ్ యూనియన్లు తమకు మద్దతిస్తున్నట్లు తెలిపారు. న్యాయమైన సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు మద్దతు సంపూర్ణంగా ఇవ్వాలని బివి రాఘవులు, కెఎస్ లక్ష్మణరావులను కోరారు.

గుంటూరులో బివిఆర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎసిసి కార్మికులు

ఓ వైపు కుక్కలు... మరోవైపు కోతులు

గ్రామాలను వదలని బెడద

కొండూరు - ప్రజాశక్తి : జి.కొండూరు మండలం పరిధిలోని పలు గ్రామాల్లో శునకాలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. గుంపులు గుంపులుగా రోడ్లపై సంచరిస్తూ ఇటు వాహనదారులను, ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. వీటికి ఏ విధమైన ఆహారం దొరకక గ్రామాల్లో ఇండ్లమధ్య సంచరించే కోళ్లను వేటాడి తింటున్నాయి. చెవుటూరు ఆత్కూరు పరిధిలో రెండు రోజుల్లో పదికి పైగా కోళ్లను కుక్కలు తింటున్నాయి. వీటి ఖరీదు ఒక్కొక్కటి నాలుగు వేలు పైబడి మాటే. మరోవైపు కోతులు కూడా ఇండ్ల మధ్య గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. చిన్నపిల్లలు రోడ్లపై ఆడుతున్న సమయంలో వీధి కుక్కలు, కోతులు దాడి చేస్తే పరిస్థితి ఏమిటని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో కుక్కలు, కోతుల సంచారంపై ప్రజల పలుమార్లు అధికారులతో గోడు వెళ్లబోసుకున్న ఇటు పత్రికలో కథనాలు వచ్చిన అధికారుల్లో ఏటువంటి చలనం లేదు. ఆహారం దొరక్క కోళ్లను వేటాడుతున్న కుక్కలు వృద్ధులు చిన్న పిల్లలపై దాడి చేస్తే పరిస్థితి ఏమిటని? ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఎస్‌కె బాషా : చెవుటూరు

కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ పెంపుడు కోళ్లను వేటాడి తినేస్తున్నాయి. నాలుగు రోజులు వ్యవధిలో మూడు గుడ్లు పెట్టే పెట్ట, నాలుగు పుంజులను కోళ్లను కుక్కలు తినేసాయి. ఒక్కొక్క దాని ఖరీదు 3వేలు నుండి 4వేలు పైగానే ఉంది.

నూనె గోవిందు :
కోతుల గుంపు ఇండ్ల మధ్యలోనే

ఎన్నిసార్లు కోతులను తోలిన మళ్లీ మళ్లీ వస్తూ ఇండ్లలోని ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లి పోతున్నాయి. ఇండ్లలోని మహిళలపై దాడులు కూడా చేస్తున్నాయి. దయచేసి అధికారులు పట్టించుకోండి.

గ్రామ శాఖ కార్యదర్శిగా పటేల్

ప్రజాశక్తి - వత్సవాయి : గ్రామంలో సమస్యలపై పరిష్కారం కోసం పోరాడతానని గ్రామ శాఖ కార్యదర్శి కనకపుడి పటేల్ అన్నారు. మండలంలోని మంగోళ్లు గ్రామంలో లక్ష్మీనారాయణ ఇంటిదగ్గర ఆయన అధ్యక్షతన గ్రామ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో కనక పూడి పటేల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో విష జ్వరాలు రోజురోజుకి పెరుగుతున్నాయని, గ్రామంలో దోమల నివారణకు మందులు చల్లాలని, బ్లీచింగ్ చల్లాలని, మెడికల్ క్యాంపు నిర్వహించాలని, స్వచ్ఛమైన మంచినీటిని సరఫరా చేయాలని, గ్రామంలో డ్రైనేజీలు పూడికలను ఎత్తివేయాలని గ్రామంలో కోతులు బెడదను నివారించాలని, ఆగిపోయిన కొంతమంది రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, బి రాము, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

లైఫ్ స్టైల్ నుంచి కొత్త సేకరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భారత దేశపు ప్రముఖ ఫ్యాషన్ గమ్యస్థానం లైఫ్ స్టైల్ అది ఈ పండగ వాతావరణానికి తగ్గట్టు వినూత్నమైన ఫ్యాషన్ నూతన శ్రేణిని ఆవిష్కరించింది. ఈ సందర్భంగా ఎంజి.రోడ్డులోని లైఫ్ స్టైల్ స్టోర్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త ఫ్యాషన్ పండుగ క్షణాలకు సరికొత్త శైలి అధునాతనతను తీసుకురావడానికి సెట్ చేయబడ్డాయన్నారు. లైఫ్ స్టైల్ యొక్క కొత్త పండగ కలెక్షన్ లో ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఉన్నాయని, సంప్రదాయ చక్కని ఎత్నిక్ దుస్తుల కాలపరిమితి లేని ఆకర్షణ నుండి సమకాలీన పాశ్చాత్యశైలుల సొగసైన గ్లామర్ వరకు, ఈ కలెక్షన్ తీసుకొస్తుందన్నారు. కుర్తాలు సెట్ లు పగటి వేడుకలకు సరైనవి, సాంప్రదాయిక ఆధునిక సౌందర్యాన్ని కోరుకునేవారికి, ఈ కలెక్షన్ సమకాలీన బ్లాక్-ప్రింట్లు, అజ్రాఖ్-ప్రేరేపిత నమూనాలు, అనార్కలి వంటి సున్నితమైన ఛాయాచిత్రాలలో అలంకరించిన డిజైన్లు, స్ట్రెయిట్-ఫిట్, కుర్తా సెట్లు, ఆనందకరమైన వేడుకలకు సరైన ఎంపికను అందిస్తుందన్నారు. పాశ్చాత్య బట్టల గోల్డ్, ప్లాటినం డ్రెస్సులు, స్టైలిష్ టాప్స్ ఉన్న ఈ పీస్‌లు, పురుషుల కలెక్షన్ లో సంప్రదాయ క్లాసిక్ తో వివిధ రేంజ్ ల కుర్తాలు, జాకెట్ లను అందిస్తుందన్నారు. వీటితోపాటు విభిన్న తరహా నూతన వస్త్రాల శ్రేణి అందుబాటులోకి తీసుకువచ్చినట్టు చెప్పారు.

బాధితుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి గ్రామానికి చెందిన బిట్ర నాగమణి మోకాల్లు ఆపరేషన్ నిమిత్తం విజయవాడ సన్రైజ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. వైద్యం చేయించే స్తోమత లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఎంఎల్ఎ శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్యని సాయం కోరగా సిఎం సహాయ నిధి నుంచి 2,17,200 ముందస్తుగా మంజూరు చేయించినట్లు బాధితులకు అందజేశారు.

నేడు వరద బాధితుల కోసం మహాధర్నా

విజయవాడ : భారీ వర్షాలు బుడమేరు ముంపుకు గురైన బాధితులకు న్యాయం కోసం 23న సింగు నగర్ నార్త్ తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే మహా ధర్నాలో పాల్గొనాలని సిపిఎం నగర నాయకులు పిలుపునిచ్చారు. గత నాలుగు రోజులుగా 1,30, 57,58,59,60,61,62,63,64 డివిజన్లో నష్టపరిహారం రాని లబ్ధిదారులతో దరఖాస్తులు పెట్టించినట్లు తెలిపారు. వరద ముంపుకు గురైన లబ్ధిదారులు వేల సంఖ్యలో దరఖాస్తులు వ్రాయించుకున్నారని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వరద బాధితులకు న్యాయం చేస్తామని చెప్పి 50, రోజులు కావస్తున్నా నేటికీ సహాయం అందని వారు వేల సంఖ్యలో ఉన్నారన్నారు. ఇళ్లల్లో మంచాలు ఫ్రిజ్ కూలర్లు డ్రయినింగ్ టేబుల్ ద్విచక్ర ఆటోలు కార్లు సైతం పాడైపోయి లక్షల రూపాయల్లో ఆస్తి నష్టం జరిగిందన్నారు. సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె. దుర్గారావు, టి.ప్రవీణ్, నగర కమిటీ సభ్యులు సి.హెచ్ శ్రీనివాస్, పీరు సాహెబ్, పి. కృష్ణమూర్తి,వై. సుబ్బారావు, స్థానిక సి.పి.ఎం నాయకులు షకీలా, ఆశా, టి. శ్రీనివాస్, ఎం. బాబురావు, పున్నారావు, నిజాముద్దీన్, రత్నకుమారి, రామాంజనేయులు ఉన్నారు.

నష్టపరిహారం కోసం దరఖాస్తులు పూర్తి చేస్తున్న వరద బాధితులు

విద్యార్థుల తీరును గమనిస్తుండాలి

హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నారాయణరావు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులు ఏమి చేస్తున్నారనే అంశాలను తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ ఉండాలని ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సుల్లో చేరిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఆ కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దటానికి తమ కళాశాల యజమాన్యం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందన్నారు. అదే క్రమంలో తల్లిదండ్రులు సైతం తమ పిల్లలు ఏ విధంగా నడుచుకుంటున్నారు, ఏమి చదువుతున్నారనే అంశాను సంబంధిత అధ్యాపకులను కలిసి గమనిస్తుండాలన్నారు. కళాశాలలో క్రీడలు, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్, డ్రమెటిక్, డిబేటింగ్ అండ్ క్విజ్ క్లబ్ వంటి అనేక విభాగాలు ఉన్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ కళాశాలలో జరిగే కార్యక్రమాలు, క్రమశిక్షణ, విద్యార్థినుల భద్రత, హాస్టల్ తదితర అంశాలపై వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పి.ఎల్. రమేష్ కార్యక్రమ కన్వీనర్ కె. ప్రకాష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నారాయణరావు తదితరులు

ఆర్‌కె కాలేజీ విద్యార్థులకు రైన్‌ఎక్స్ టెక్నాలజీలో అవకాశం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కేతనకొండ, ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో బెంగళూరుకి చెందిన రీమిక్స్ టెక్నాలజీస్ అనే సంస్థ కాలేజీలో చదువుతున్నటువంటి ఫైనల్ ఇయర్ విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ కండక్ట్ చేసింది. 200 మందికి పైగా విద్యార్థులకు ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్‌కి పార్టిసిపేట్ చెయ్యగా, మొదటి రౌండ్ డిస్కషన్ రెండో రౌండ్ జస్ట్ ఎ మినిట్ మూడో రౌండ్ ఫైనల్ హెచ్ఆర్ రౌండ్ జరిగిన తరువాత 11 మంది విద్యార్థులకు రైన్ ఎక్స్ సంస్థ ఉద్యోగ అవకాశాన్ని ఇచ్చింది. నాన్ ఐటీ ఇండస్ట్రీగా బాగా గుర్తింపు పొందిన ఈ రైనాక్స్ సంస్థ సెలెక్ట్ అయిన విద్యార్థులకు ఇన్సైడ్ సేల్స్ స్ట్రాటజిస్ట్ అనే డిజిగ్నేషన్‌ని ఆఫర్ లెటర్‌తో అందజేసింది. ఇంటెన్సివ్ పీరియడ్ కంప్లీట్ చేసుకున్న పిదప ప్రతి విద్యార్థికి నాలుగు లక్షల ప్యాకేజీగా పేర్కొంది. ఆర్కే కాలేజీ చైర్మన్ మద్దులూరి మాల కొండయ్య, సెక్రటరీ డాక్టర్ మద్దులూరి మహేంద్రనాథ్, ట్రెజరర్ మద్దులూరి అమర్నాథ్, ప్రిన్సిపల్ డాక్టర్ కొండ్రగుంట రామకృష్ణయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.సాయిరాం, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ నరేంద్ర సంతోష్ కుమార్, కాలేజీ యాజమాన్యం ఫ్యాకల్టీ అందరూ సెలెక్ట్ అయిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

క్యూ కట్టేశారు

ప్రజాశక్తి - తిరువూరు : గ్రామాల్లోని వాగుల్లో ఇసుకను ఉచితంగా తీసుకెళ్ళమని ప్రభుత్వం చెప్పి 24 గంటలకు కాకుండానే మంగళవారం ఉదయం 7 గంటలకే అక్రమార్కులు ట్రాక్టర్లతో వాగుల్లో విజృంభించారు. ఇసుక అవసరమైన వారు గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పిన ప్రభుత్వం దానికి సంబంధించిన విధివిధానాలను అధికారులకు కూడా జారీ కాకుండానే అక్రమ ఇసుక వ్యాపారులు పేట్రేగిపోతున్నారు. మండలంలోని గానుగపాడు వాగులో అక్రమార్కులు సుమారు 200 ట్రాక్టర్లతో ఇసుకను తరలించేందుకు చింతలపాడు, జి.కొత్తూరు రోడ్డును బ్లాక్ చేసి తన వ్యాపారాన్ని కొనసాగించారు. దీనితో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డుపై ట్రాక్టర్లను తీయమని వాహనదారులు బతిమాలాడినా ట్రాక్టర్లను తీయటం కాదుకదా కనీసం దారికూడా ఇవ్వలేదు. సమాచారం తెలుసుకున్న ఆర్ఐ, పోలీస్ సిబ్బంది అక్కడకు చేరుకుని ట్రాక్టర్లను తీయించి వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా చేశారు. అక్రమార్కులు మాత్రం ట్రిప్పుకు రూ.3000 నుండి 3,500 వరకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు.

ఈదురు గాలులకు నేలకొరిగిన వరి

ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి - ఎ.కొండూరు : భారీ వర్షంతో పాటు బలమైన ఈదురు గాలులు విచడంతో వరి పంట నేలకొరిగింది. సోమవారం సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో కుండపోతగా వర్షం కురవడంతోపాటు బలమైన ఈదురు గాలులు వీచాయి. రైతులు సాగుచేసిన వరి పత్తి మొక్కజొన్న పంటలు ప్రస్తుతం చేతికందే తరుణంలో ఉన్నాయి. వరి పంట కొంత పొట్ట దశలోనూ మరికొంత ఈనే దశలోను ఉండగా పత్తి పంట కాయలు పగిలి పత్తి తీసే తరుణంలో ఉంది. ఈ పరిస్థితుల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిస్తే పంటలు నేలకొరిగి పూర్తిగా నష్టం వాటిల్లుతుందని ఇప్పటివరకు పంటలకు పెట్టిన పెట్టుబడులు మట్టిలో పోసినట్లు అవుతుందని రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం కురిసిన వర్షానికి మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట పూర్తిగా నేలకు ఒరిగినట్లు రైతులు ద్వారా తెలుస్తుంది. ఈ దశలో వరి పంట నేలకు ఒరిగితే దిగుబడులు సగానికి సగం తగ్గడమే కాక వరి పంటకు దోమ ఆశించే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి పంట కూడా తీసే తరుణంలో తడిస్తే మొలకలు వచ్చి పత్తి నలుపు రంగులోకి మారుతుందని వర్షం గత నాలుగు రోజుల నుండి అడపా దడపా కురుస్తుండటంతో పత్తి రైతులు కూడా తీవ్రంగా నష్టపోయే సూచనలు కనిపిస్తున్నాయి. మొక్కజొన్న ఒక మాదిరి గాలులకే పడిపోతుందని బలమైన ఈదురు గాలులు వీస్తే మొక్కజొన్న పైరుపై ఆశలు వదులుకోవడమేనని రైతులు భయపడుతున్నారు. గతంలో కురిసిన అతి భారీ వర్షాలకు పత్తి మొక్కజొన్న పెసర మినుముతోపాటు మిర్చి తోటలు దెబ్బతినగా రైతులు ఆ తోటలను అదనపు పెట్టుబడులు పెట్టి కొంతమేర కాపాడుకోగలిగారు. ఆ పంటలు ప్రస్తుత వర్షాలకు మరలా దెబ్బతింటే వ్యవసాయాలకు పెట్టిన పెట్టుబడులు రూపాయి కూడా చేతికి రాదని రైతులు చెబుతున్నారు.



జ్వరాలతో అల్లాడుతున్న జనం

ప్రజాశక్తి-గన్నవరం: సీజనల్ వ్యాధులతో టైఫాయిడ్ వ్యాపించడంతో గన్నవరం మండలంలో ప్రజలు అల్లాడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి రోగుల తాకిడి భారీగా పెరిగింది. రక్త పరీక్ష కౌంటర్లు సంఖ్య పెంచకపోవడం రోగులను ఇబ్బందులకు గురిచేస్తోంది. వ్యాధి తీవ్రతతో నీరసంగా ఉన్న రోగులే రక్త నమూనాలను ఇవ్వడానికి గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి నెలకొంది. విచిత్రం ఏమంటే జ్వరాలతో వచ్చిన వారందరికీ టైఫాయిడ్ రక్త పరీక్షలు చేయడానికి సరిపడా కిట్లు లేవు. ఎమర్జెన్సీ అనుకున్న వారికి మాత్రమే పరీక్షలు చేస్తున్నారు. మిగిలిన వారికి చికిత్సలు చేసి పంపిస్తున్నారు. ఈ నేపథ్యంలో రోగు లందరికి మెరుగైన సేవలు అందించడానికి వీలుగా ఈ సామాజిక ఆసుపత్రిని విస్తరించాలనే చర్చ జరుగుతోంది. గన్నవరం గ్రామానికి చెందిన గోపి టైఫాయిడ్ వ్యాధితో బాధపడుతున్నాడు. కేసరపల్లి గ్రామానికి చెందిన వరలక్ష్మి జ్వరతీవ్రతతో బాధ పడుతున్నారు. వీరిద్దరికీ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేసినా జ్వరం తగ్గకపోవడంతో విజయవాడ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లిపోయారు. మరోపక్క సీజనల్ డెంగీ, టైఫాయిడ్, వైరల్ ఫీవర్ తదితర వ్యాధులు పెరగటంతో ఆసుపత్రికి జ్వరంతో బాధపడుతూ వచ్చే పేషెంట్లకు రక్త నమూనా పరీక్ష చేయించడం, ప్లేట్లెట్లు కౌంట్ చేయడం తప్పనిసరిగా మారింది. బెడ్ల దగ్గరకు వెళ్లి రక్త సమూనాలు సేకరించే పరిస్థితిలో లేదు. దీంతో రక్త పరీక్ష కేంద్రం వద్ద రక్త నమూనాలను ఇవ్వడానికి గంటల తరబడి పేషెంట్లు నిరీక్షించాల్సి వస్తోంది. మరోపక్క వ్యాధిగ్రస్థులకు సహాయకులుగా వచ్చే వారికి వెయిటింగ్ హాల్ లేదు. ఎక్కడ ఖాళీ ఉంటే అక్కడ అసుపత్రి లోపల, వెలుపల, చెట్లకింద కూర్చొని రోగులు ఫోన్ చేసిన వెంటనే వారికి సహాయం చేయడానికి బెడ్ దగ్గరకు వెళ్లాల్సి వస్తోంది. ఈ ఆసుపత్రిలో గోపి 300 ఉండగా 200 మంది జ్వరాలతోనే వస్తున్నారు. గన్నవరం ఆసుపత్రిని మూడేళ్ల క్రితం అప్ గ్రేడ్ చేస్తామని చెప్పారు. 40 పడకల నుంచి 60 పడకల వరకు విస్తరణ చేస్తామని అధికారులు తెలిపారు. కానీ చర్యలు తీసుకోవడం మర్చిపోయారు. ఫలితంగా ఆరోగ్య కేంద్రం విస్తరణ ఆగిపోయింది. వైద్యరంగంలోని ఎంబీబీఎస్ వైద్య సేవలు అందిస్తున్నారు. మంచి వైద్యం అందుతోందనే ప్రచారం జరగడంతో రోజువారీ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగింది. గన్నవరం తో పాటు బుద్ధవరం, కేసరపల్లి, అల్లాపురం, దావాజీ గూడెం, వెన్నుతల, తెంపల్లి, చిన్న అవుటపల్లి తదితర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వస్తున్నారు. గతంలో రోజూ ఒపి 200 ఉండగా ప్రస్తుతం 300కి పెరిగింది. సీజనల్ వ్యాదుల కారణంగా ఆ సంఖ్య మరింత పెరిగింది. నీరసించిన వారిలో ఎక్కువ మందిని ఇన్పేషంట్లుగా చేర్చుకొని సేవలు అందించాల్సి వస్తోంది. మందులు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేని పరిస్థితి ఉంది. కొన్ని మందులను బయటకు రాస్తున్నారు వైద్యులు. అది తప్పని పరిస్థితుల్లో. ప్రభుత్వం దీనిపై దష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో 40 బెడ్లు ఉన్నా చాలడం లేదు. ఆసుపత్రిని విస్తరించి కనీసం 100 పడకలు ఏర్పాటు చేయడంతో పాటు రోగులు ఇబ్బంది పడకుండా రక్త ఇతర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహణకు, వైద్య సేవలకు అవసరమైన సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ఆసుపత్రి అభివృద్ధిపై ఎమ్మెల్యే స్పందించాలని ప్రజల కోరుతున్నారు.

ఐటిఐలో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-గుడివాడ

ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ కళాశాలలో మిగిలిన సీట్లను భర్తీ చేసేందుకు ఐదవ విడత అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కే.బి.ఆర్ గవర్నమెంట్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్, కన్వీనర్ ఎల్. గౌరీమణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, 8వ తరగతి పాసైన యువతి యువకులు అర్హులని, ఐటిఐ.ఎపి.జివోవి.ఇన్ లో ఆన్లైన్ ద్వారా ఈనెల 26వ తేదీ రాత్రి 11:59 గంటలు లోపు దరఖాస్తు చేసుకోవాలని, సర్టిఫికెట్లు వెరిఫికేషన్ 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు చేయించుకోవాలని, 28వ తేదీన గవర్నమెంట్ ఐటిఐ నందు అలాగే 30వ తేదీన ప్రైవేట్ ఐటిఐల నందు కౌన్సిలింగ్ జరుగుతుందని ప్రిన్సిపాల్ గౌరీ మణి తెలిపారు. పూర్తి వివరాలకు 08674-295953, 8297574757 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

గుడివాడలో పడకేసిన పారిశుధ్యం

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడలో పారిశుధ్యం పడకేసింది. చెత్తను డంపింగ్ యార్డుకు కూడా తరలించకపోవడంతో రోడ్లు అధ్వానంగా దుర్గంధం వెదజల్లుతున్నాయి. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భ:గా స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో వర్షాలకు పారిశుధ్యం చాలా అధ్వానంగా ఉందన్నారు. పారిశుధ్యంతో పాటు పశువులు కూడా రోడ్లమీద సంచరిస్తున్నాయని ఏ రోడ్ లో చూసిన ఇబ్బంది పడే పరిస్థితి ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు. పశువులు రోడ్డుమీద అడ్డంగా ఎక్కడికక్కడ పడుకోవడం ట్రాఫిక్ కి ఇబ్బంది కలిగించే పరిస్థితి ఏర్పడిందన్నారు. మన గుడివాడ ఎమ్మెల్యే గెలిచినప్పుడు ఐ లవ్ యు గుడివాడ అన్నారని, రెండోది వర్షాలు రోజూ కురవడంతో వర్షపునీరు రోడ్డు మధ్యలోనే నిలబడి పోతున్నాయన్నారు. చెత్తను రోడ్డుమీద

రోడ్డుపై వాహనాలకు అడ్డంగా ఉన్న పశువులు

చెత్తాచెదారంతో నిండిన గుడివాడ రోడ్డు

వేయటం రీత్యా కుక్కలు రోడ్ల మీద చెత్తను విరజిమ్ముతున్నాయన్నారు. ఈ ఐలవ్యూ గుడివాడకి అర్థం లేకుండా పోయిన పరిస్థితి ఉంది, కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా ఈ చెత్తా చెదారాలని శుభ్రంగా డంపింగ్ యార్డ్ కి తరలించాలని కోరుతున్నామన్నారు. పారిశుధ్యం సరిగా లేకపోతే అనేక రోగాలు వచ్చే పరిస్థితి గుడివాడ పట్టణంలో ఉందన్నారు. గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్తే చాలా మంది రకరకాల విషం జ్వరాలతో కీళ్ల నొప్పులు అనేక సమస్యలతో హాస్పిటల్ పాలవుతున్నారన్నారు. కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా గుడివాడ మీద శ్రద్ధ వహించి అధికారులు చెత్త శుభ్రం చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. చెత్తను తీసుకెళ్లే వ్యాన్ డ్రైవర్లు సమ్మె చేయటం వల్ల వార్డులలో ఎక్కడ చేత అక్కడ పేరుకుపోయిందని, అపరిశుభ్రంగా ఉందని ఆ సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి పి రజిని పాల్గొన్నారు.

పారదర్శకంగా భూముల రీ సర్వే

మండల సమావేశంలో ఎంపిటిసి వెంకటేశ్వరరావు డిమాండ్

మాట్లాడుతున్న ఎంపిటిసి తాడికొండ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఘంటసాల: భూముల రీ సర్వేను పారదర్శకంగా నిష్పక్షపాతంగా జరిపించాలని శ్రీకాకుళం ఎంపిటిసి సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా) అధికారులకు సూచించారు. ఘంటసాల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ వేమూరి రజనికుమారి అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో జరిపిన శాశ్వత భూహక్కు రీ సర్వేలో రెవెన్యూ శాఖ వారు అవకతవకలకు పాల్పడ్డారని, దానికి సంబంధించిన ఆధారాలు కూడా తనవద్ద ఉన్నాయని తెలిపారు. సర్వే నెంబర్లు మార్చటంతోపాటు ఆన్లైన్లో ఒక రైతుకు చెందిన భూమిని వేరొక రైతుకు పేరుతో ఎక్కించి వేలాది రూపాయలు కొల్లగొట్టారని తెలిపారు. ఇదంతా రెవెన్యూ అధికారుల సమక్షంలోనే జరిగిందన్నారు. మండలంలో జరుగుతున్న రీ సర్వే గ్రామసభలో రైతుల సమస్యలను పరిష్కరించి భవిష్యత్ లో జరిగే రీ సర్వేను పారదర్శకంగా జరిపించాలన్నారు. శ్రీకాకుళంలో 22ఏ భూముల సమస్యతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దానిని పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తెచ్చిందని, దానికి సంబంధించిన నియమ నిబంధనలు ఉంటే ఇవ్వాలని కోరారు. రేవులో నుంచి ఎడ్ల బండ్లతో ఒక చోటకు చేర్చి ట్రాకర్లతో తరలించుకుపోతున్నారని, ఎవరిని ఆపలేకపోతున్నామని ఈ విషయమై అధికారులు నిబంధనల ప్రకారంగా వ్యవహరించాలన్నారు. ఈ విషయమై తహసీల్దార్ బి.విజయప్రసాద్ స్పందిస్తూ రీ సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. ఇసుకకు సంబందించిన నియమ నిబంధనలు ఇంకా తన దష్టికి రాలేదని, కలెక్టర్ మీటింగ్ తర్వాత వివరాలు తెలియజేస్తానన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల మురళీకష్ణ, ఎంపిడివో డి.సుబ్బారావు, సర్పంచ్లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో గుడ్‌బుక్ పాలన

ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు

ప్రజాశక్తి-గన్నవరం: గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన అప్పులకు వడ్డీలు కట్టడమే పెద్ద ఇబ్బందిగా మారిందని ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు అన్నారు. మంగళవారం హైదరాబాదు నుండి ఇండిగో విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బకాయిలు లేనిది ఎక్కడ అని ప్రశ్నించారు. పోలీస్ డిపార్ట్మెంట్‌లోనే కాదు విద్యార్థుల పైన కూడా బకాయిలు ఉన్నాయన్నారు. ఏది ఏమైనా మళ్లీ జగన్మోహన్ రెడ్డి పాలన రాదు అని మనస్ఫూర్తిగా నమ్ముతున్నట్లు రఘురామ కృష్ణంరాజు చెప్పారు. రాష్ట్రంలో 1.50 లక్షల కోట్లు ఒక్కొక్కటిగా అప్పులు తీర్చుకుంటూ అమరావతిని అభివద్ధి చేసుకుంటూ వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లను అభినందించాలన్నారు. జగన్మోహన్ రెడ్డి దృష్టిలో తను చేసిందే గుడ్ బుక్ పాలన అనుకున్నారని, కానీ ఇప్పుడు ఉన్నదే గుడ్ బుక్ పాలన అని గతంలో ఉన్నది బ్యాడ్ బుక్ పాలన అని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్ఆర్‌జిఎస్ ఫండ్స్ కూడా దారి మళ్లించిన పరిస్థితి ఉందని గుర్తు చేశారు. పల్లె పండుగ కార్యక్రమానికి ఉపయోగించేది ఎనర్జీస్ ఫండ్స్ అన్నారు. ఈ ప్రభుత్వంలో మొన్న శంకుస్థాపన చేసిన పనులు కూడా ఈ రోజుకి రెండు రోజుల్లో పూర్తయ్యాయని తెలిపారు. గతంలో పనులు ప్రారంభిస్తే అవి ఎప్పటికి అవుతాయో తెలియని పరిస్థితి ఉందని గుర్తు చేశారు.

నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గన్నవరం: భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డుకు నిధులు కేటాయించి, పెండింగ్ క్లైములు వెంటనే పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు బడుగు మరియదాసు డిమాండ్ చేశారు. మంగళవారం భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం సంక్షేమ బోర్డు నిధులను ఇతర పథకాలకు మళ్లించడం శోచనీయమన్నారు. 2006లో సంక్షేమ బోర్డు ప్రారంభించినప్పటి నుంచి 22లక్షల మంది కార్మికులు లబ్ధిపొందారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా నాలుగేళ్లలో 32వేల క్లైములు పెండింగ్ లో ఉన్నాయని ఆరోపించారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు కేటాయించిన 1600 కోట్ల నిధులు ప్రభుత్వం పవర్ కార్పొరేషన్ వాడుకోవడం వల్ల కార్మికుల కుటుంబాలు నానా అవస్తలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘ మండల నాయకులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో నూతన ఇసుక పాలసీ అమలు చేసి భవనాల నిర్మాణానికి కావలసిన ఇసుక అందుబాటులో లేకుండా చేయడం వల్ల నిర్మాణ రంగం నిలిచిపోయిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునః ప్రారంభం చేసి, పెండింగ్లో ఉన్న క్లైములన్ని పరిష్కరించాలని కోరారు. ఇసుకను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గ్రామాల్లో గొడవలు జరుగుతున్నాయని, అధికారులు పర్యవేక్షిస్తే ఆ పరిస్థితి ఉండదన్నారు.

ఉచిత ఇసుక హర్షణీయం : యలమంచిలి

ప్రజాశక్తి-కంకిపాడు: వ్యక్తిగత అవసరాలకు ఎవరికీ ఎటువంటి రుసుము చెల్లించకుండా ఉచితంగా ఇసుకను తరలించుకోవచ్చని, సీనరేజిని కూడా ఎత్తి వేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక రీచుల్లో పండుగ వాతావరణం నెలకుందని, కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్‌బాబు అన్నారు. ఉచిత ఇసుక విధానం వలన, స్వంత ఇంటి నిర్మాణాలు ఊపందుకోవడంతో పాటు, పరోక్షంగా రాష్ట్రాభివద్ధికి ఎంతో దోహదం చేస్తుందని, భవన నిర్మాణ రంగంతో అనుసంధానమైన అనుబంధ రంగాలు కూడా పురోభివృద్ధి సాధించడం, చేతి వత్తుల వారికి చేతి నిండా పని దొరకడం వంటి ఎన్నో సానుకూల పరిణామాలు చోటు చేసుకుంటాయన్నారు. ట్రాక్టర్లు, ఎడ్లబండ్లుతో ఉచితంగా ఇసుకను స్వంతంగా తరలించుకోవడంలో ఇబ్బందులు తలెత్తినా, అభ్యంతరాలు ఎదురైనా, ముఖ్యమంత్రి కార్యాలయ పర్యవేక్షణలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకెళ్లడం ద్వారా సత్వరమే పరిష్కరించుకోవచ్చని అన్నారు.

పవర్ లిఫ్టింగ్ లో పథకాలు పొందిన వారిని అభినందిస్తున్న ఎల్బీఆర్ సిఇ యాజమాన్యం

పవర్ లిఫ్టింగ్‌లో ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : జిల్లా స్థాయిలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్థానిక లకిరెడ్డి బాల్రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20న జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు కేసరపల్లిలో అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగాయన్నారు. డి రామ్ కుమార్ 375 కిలోలు ఎత్తి1 బంగారు,1 సిల్వర్ పథకం, కేకే సిద్ధార్థ 370 కిలోలు ఎత్తి 1 బంగారు పతకం, టి గోపీచంద్ 350 కిలోలు ఎత్తి 1 సిల్వర్,1 బ్రాంజ్ పథకాలు సాధించారన్నారు. పథకాలు సాధించిన విద్యార్థులను ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ఎన్ వి రాజ్ కుమార్, జిమ్ కోచ్ ఎస్.నటరాజులను కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థులు అభినందించారు.

ఆటో రంగ కార్మికుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి - విజయవాడ : ఆటో రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆటో వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ కోరారు. మంగళవారం ఈ మేరకు డిటిసి మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా క కాశీనాథ్ మాట్లాడుతూ సిగ్నల్ జంపింగ్ కేసులు అరికట్టాలని, ఫైన్లు రద్దు చేయాలని కోరారు. నగరంలో ఉన్న స్వర్ణ కాంప్లెక్స్ (ఏలూరు రోడ్డు) సీతారామపురం, కొత్త వంతెన సెంటర్ (బిఎస్ఎన్ఎల్) చుట్టుగుంట ఏరియా లాంటి ప్రాంతాల్లో ఉన్న సిగ్నల్స్ క్రమ పద్ధతిలో పనిచేయకపోవటం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇటువంటి సందర్భాల్లో వేలాది రూపాయలు సిగ్నల్ జంపింగ్ కింద ఫైన్‌ల రూపంలో చెల్లిస్తూ ఆటో కార్మికులు నష్టపోతున్నారని వివరించారు. సిగ్నల్ జంపింగ్ కేసులకు సంబంధించి గతంలో ఉన్న డిటిసికి జాబితా సమర్పించామన్నారు. ప్రీపెయిడ్ బూత్ లు ఉన్న బస్టాండ్, రైల్వే స్టేషన్ లాంటి ప్రాంతాల్లో సుమారు 10 సంవత్సరాల క్రితం అప్పటి పరిస్థితుల్లో ఉన్న రేట్లనే అమలు చేస్తున్నారని తెలిపారు. పెరిగిన పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలతో పోల్చుకుంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఈ రేట్లు అమలు చేయడం కష్ట సాధ్యమని, ఇందువల్ల ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. డిటిసి స్పందిస్తూ యూనియన్ ప్రతినిధి వర్గం సమక్షంలోనే ఈ కేసులపై తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. డిటిసిని కలిసిన ప్రతినిధి వర్గంలో బస్టాండ్ ఏరియా కమిటీ అధ్యక్షులు ఎన్.రాఘవ, ఏరియా కమిటీ నాయకులు విజ్జి భాస్కరరావు, కె.సాంబయ్య, కె.కనకారావు, కె.వి.ఎన్.ఉమామహేశ్వరరావు తదితరులు ఉన్నారు.

డిటిసి మోహన్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చిన కాశీనాథ్, తదితరులు



విజయవాడ పున్నమిఘాట్‌లో డ్రోన్ షో దృశ్యాలు

శ్రీ భ్రమర టౌన్‌షిప్ వార్షికోత్సవం

విజయవాడ : నిర్మాణ రంగంలో కొత్తదనం సృష్టించాలనే ఆశయంతో, 2015 సంవత్సరంలో ప్రారంభించిన శ్రీ భ్రమర టౌన్ షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్ 9వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. 9 వేల మందికి పైగా కుటుంబాల సొంతింటి కల నెరవేర్చి, కృష్ణ, గుంటూరు, ఎన్‌టిఆర్, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో 30కి పైగా అత్యద్భుతమైన ప్రాజెక్టులను అభివృద్ధి పరచి, స్థిరాస్తి రంగంలో తమదైన ముద్ర వేసుకుంది. 8 ఏళ్ళ సుస్థిర ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని 9వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా శ్రీ భ్రమర వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. గుంటూరులోని సిద్ధార్థ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన ఈ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమాన్ని శ్రీ భ్రమర హౌసింగ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గళ్ళా రామచంద్ర రావు ప్రారంభించగా, సంస్థ డైరెక్టర్లు మారం చంద్ర శేఖర్, ఎం.ఎస్ రాజు, ఎం.పి.కె లక్ష్మీపతి రాజు, శైలారెడ్డి కోట, యడ్లపల్లి మురళీకృష్ణ, రావెల గోపాలకృష్ణ మొదలగు వారితో పాటు కాకర్ల సతీష్, కమ్మ రవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భ్రమర హౌసింగ్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ గళ్ళా రామచంద్ర రావు మాట్లాడుతూ, 'ఆధునికతలతో, అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న నేటి సమాజానికి విలాసవంతమైన జీవన శైలిని అందించడంతో పాటు, భారతరత్న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం కల ' (పూర్ ప్రొవిజన్ ఆఫ్ అర్బన్ అమెనిటీస్ టు రూరల్ ఏరియాస్)ను

స్ఫూర్తిగా తీసుకుని, గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆధునిక సౌకర్యాలు, వసతులతో కూడిన ప్రాజెక్టులు చేపట్టడం ద్వారా, గ్రామీణ, నగర జీవనశైలిని సమతుల్యం చేయడానికి శ్రీ భ్రమర కృషి చేస్తుంది' అన్నారు. శ్రీ భ్రమర దిగ్విజయ ప్రస్థానంలో సహకారం, ప్రోత్సాహం అందించిన కస్టమర్లకు, మార్కెటింగ్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్జాతీయ చెస్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని ఐకాన్ పబ్లిక్ స్కూల్‌లో నవీన క్రీడా ఉత్సవ్‌లో భాగంగా మొదటి ఇంటర్నేషనల్ చెస్ పోటీలు మంగళవారం ఉదయం ప్రారంభమయ్యాయి. పోటీలను సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు తొలి ఎత్తు వేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరంలో ఎంతో మంది చెస్ క్రీడాకారులు ఉన్నారని ఇక్కడ నుండి ఎంతో మంది అంతర్జాతీయ స్థాయిలో రాణించారని తెలిపారు. విజయవాడ నగరంలో అంతర్జాతీయ స్థాయి చెస్ పోటీలు జరగడం అభినందనీయమని తెలిపారు. ఐకాన్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ రాజేంద్ర, చెస్ గ్రాండ్ మాస్టర్ ఎం.ఆర్. లలిత్ బాబు మాట్లాడుతూ విజయవాడ నగరం చెస్ క్రీడకు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి సాధించిందని తెలిపారు. అటువంటి నగరంలో ఫిడే చస్ పోటీలు జరగడం తాను అతిథిగా రావడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కన్వీనర్ షేక్ ఖాసిం మాట్లాడుతూ ఈటోర్నమెంట్‌కు వివిధ దేశాల నుండి 508 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. వీరిలో గ్రాండ్ మాస్టర్లు ఇద్దరు, ఇంటర్నేషనల్ మాస్టర్లు ఎనిమిది మంది, 381 మంది ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్ కలిగిన క్రీడాకారులు ఆడుతున్నారని తెలిపారు. ప్రొఫెషనల్ చెస్ క్రీడాకారులు ఈ టోర్నమెంట్ అత్యంత కీలకమైనదని తెలిపారు. బిఎన్‌కెయు ప్రెసిడెంట్ భీమారావు, ఆంధ్ర చెస్

అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్, సెక్రటరీ జగదీష్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జ్వాలాముఖి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫణి కుమార్, ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

సెమీ కండక్టర్ రంగంలో అద్భుతమైన ప్రగతి

ప్రజాశకి - వన్‌టౌన్ : భారతదేశం సెమీ కండక్టర్ రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అధ్యక్షులు చలవాది మల్లిఖార్జునరావు తెలిపారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లిఖార్జునరావు ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజుల వర్క్‌షాప్ ఆన్ వివిఎల్ఎస్ఐ - డిజైన్ ఫర్ టెస్టాబిలిటీ అండ్ ఫిజికల్ డిజైన్ మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల అధ్యక్షులు చలవాది మల్లిఖార్జునరావు పాల్గొని మాట్లాడుతూ భారతదేశం సెమీ కండక్టర్ రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించిందని తెలిపారు. విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ప్రజలకు మేలు చేసే నూతన ఆవిష్కరణలు చేయాలని కోరుతూ వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.

కళాశాల అధ్యక్షులు చలువాది మల్లిఖార్జునరావు

వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థికి సర్టిఫికెట్ అందజేస్తున్న కళాశాల అధ్యక్షులు చలువాది మల్లిఖార్జునరావు తదితరులు

మూడు నెలలుగా డబ్బులు పడలేదు

ప్రజాశక్తి - గంపలగూడెం : మూడు నెలలుగా కూలీ డబ్బులు రావడం లేదని ఉపాధి హామీ పనుల కూలీలు ఫిర్యాదు చేశారు. ఎంపిడిఒ ఎం.చెన్నయ్య పలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. చెన్నయ్య మాట్లాడుతూ ప్రధాన రహదారి కావడంతో పకడ్బందీగా ఉండాలని, మొక్కలకు సరైన సమయంలో నీటిని సమకూర్చాలని ఆదేశించారు. ఇక్కడ కూలీలు ఎంపిడిఒకు డబ్బులు రావడం లేదని ఫిర్యాదు చేయడంతో, స్పందించి ఎపిఒ వెంకటేశ్వర రావును ఆరా తీశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.